


# అరచేతిలోనే విద్యుత్ ప్రమాదాలపై.. సమాచారం

**టెక్నాలజీలో విద్యుత్ శాఖ సరికొత్త పుంతలు**

**నూతనంగా రూపొందించిన ఎల్‌సి (లైన్ క్లియర్) యాప్**

**వినియోగించడంపై సిబ్బందికి విస్తృత అవగాహన, శిక్షణ**

**మరమ్మత్తుల సమయంలో ప్రమాదాలకు చోటు లేదు .. ఎస్.ఈ జి.మహేందర్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో ప్రభాత వార్త: డిజిటల్ యుగంలో టెక్నాలజీ రోజు రోజుకి కొత్త పుంతలు తొక్కుతోంది.నగదు రహిత లావాదేవీలు మొదలుకొని ఆన్లైన్ షాపింగ్ వరకు పలు రకాలుగా ప్రజలు డిజిటల్ మాధ్యమానికి చేరువయ్యారు.ఇదే డిజిటల్ టెక్నాలజీని టీజీ ఎన్పీడీసీఎల్ అందిపుచ్చుకుంది. ఆఫ్లైన్ పనులకు స్వస్తి పలుకుతూ ఆన్లైన్ కార్యకలాపాలను వేగవంతం చేసింది.కరెంట్ బిల్ చెల్లింపులు, మీటర్ కొరకు ఆన్లైన్లో దరఖాస్తులు వంటి


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

గురువారం 08, మే 2025 | 16 పేజీలు


# కరిగుట్టల్లో భారీ ఎన్ కౌంటర్

**19 మంది మావోయిస్టులు మృతి**

**భారీగా ఆయుధాలు స్వాధీనం**

**మృతుల్లో 8 మంది మహిళలు**



చర్ల ,07,( ప్రభాతవార్త)

# అశ్వారావుపేట మండలంలో సమ్మర్ క్యాంపులు

1) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అశ్వరావుపేట మండలంలో 40 మంది

2) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాయణపురంలో 45 మంది

సమ్మర్ క్యాంపులు ప్రారంభమయ్యాయి.

సమ్మర్ క్యాంపులో భాగంగా ఈ క్రింది అంశాలు ఉంటాయి

డ్రాయింగ్

యోగా

ధ్యానం

చదరంగం, క్యారమ్స్ అంటే ఇండోర్ గేమ్స్

నీతి కథలు

దేశభక్తికి సంబంధించిన చిత్రాలు

మొదలగు అంశాలు నేర్పించబడతాయి

విద్యార్థులకు ప్రతిరోజు స్నాక్స్ మరియు డ్రాయింగ్ మెటీరియల్ కూడా అందించబడతాయి.

స్నాక్స్ కోసం ఒక విద్యార్థి రోజుకు రూ.15, డ్రాయింగ్ మెటీరియల్ కోసం మొత్తం రూ.100 ఈ కార్యక్రమం కోసం మంజూరు చేయబడతాయి.













## అరచేతిలోనే విద్యుత్ ప్రమాదాలపై సమాచారం

(మొదటి పేజీ తరువాయి..)

సేవలను వినియోగదారులకు అందుబాటులో తీసుకరాగా .. ఇదే క్రమంలో కొత్తగా ఎల్‌సి (లైన్ క్లియర్) యాప్ ను అందుబాటులోకి తెచ్చింది. విద్యుత్ వల్ల జరిగే ప్రమాదాలకు నివారించే ప్రయత్నం చేస్తుందని, గతంలో విద్యుత్ మరమ్మతులు చేస్తూ కొందరు ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి.ఇటువంటి ప్రమాదాలను నివారించే ప్రయత్నంగా టీజీ ఎన్పీడీసీఎల్ కొత్తగా ఎల్ సి (లైన్ క్లియర్) యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్ పై విద్యుత్ శాఖ సిబ్బందికి అవగాహన కల్పిస్తూ క్షేత్రస్థాయిలో అమలు చేసే పనిలో ఉన్నారు.

**-ఎల్ సి యాప్ వినియోగంపై సబ్ స్టేషన్ ఆపరేటర్లకు,లైన్ మాన్ లకు శిక్షణ**

టీజీ ఎన్పీడీసీఎల్ నూతనంగా రూపొందించిన ఎల్ సి (లైన్ క్లియర్) యాప్‌ను అందుబాటులోకి తెచ్చి యాప్ వినియోగంపై సబ్ స్టేషన్ ఆపరేటర్లకు,లైన్ మ్యాన్‌లకు శిక్షణ కార్యక్రమం ముమ్మరంగా చేపట్టింది. ఏడీఈ నుంచి లైన్ మాన్ వరకు ఎల్ సి తీసుకోవడంలో కీలకంగా పనిచేయనున్నారు. మరమ్మత్తుల సమయంలో మరమ్మత్తు పనులకు గంట సమయం దాటితే ఎల్ సి ఇవ్వాల్సిన బాధ్యత ఏడీఈ అప్పగించారు.ఎల్ సి (లైన్ క్లియర్) యాప్ వినియోగానికి స్మార్ట్ ఫోన్ తప్పనిసరిగా ఉండాలి. సబ్ స్టేషన్ పరిధితో పాటు వివిధ సర్కిల్లో మమేకమై ఉండే ఆపరేటర్లు, లైన్ మ్యాన్ యాప్ వినియోగించడంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి. ప్రస్తుతం యాప్ వినియోగంపై స్మార్ట్ ఫోన్ ఉండి టెక్నాలజీ వినియోగించడం పై అవగాహన ఉన్నచోట ఈ యాప్ ను విస్తృతంగా ప్రచారంలోకి తెస్తున్నారు.

**-ఎల్ సి (లైన్ క్లియర్) యాప్ పనితీరిది... యాప్ పనిచేస్తుందిలా..**

1) ఎల్ సి తీసుకోదల్చుకున్న లైన్ మ్యాన్ ఎల్ సి (లైన్ క్లియర్) యాప్ ఓపెన్ చేసి ఏ ఫీడర్లో ఎల్ సి కావాలో ఆ పరిధిలో ఉన్న ఏఈ కి సమాచారం చేరవేస్తారు.

-2) లైన్ మెన్ విన్నపాన్ని పరిశీలించిన ఏఈ ఎల్సీ ఇవ్వచ్చా లేదా ఆ ఫీడర్ లో ఏమైనా అత్యవసరాలు ఉన్నాయా? లేదా? అని పరిశీలించి ఒక నిర్ణయానికి వచ్చి ఎల్సీకి అనుమతిస్తారు. ఇవ్వగానే లైన్ మ్యాన్ తో పాటు సబ్ స్టేషన్ ఆపరేటర్ ఏ ఫీడర్లో ఎల్సీ ఇవ్వాలో సమాచారం వెళ్తుంది.ఆ ఫీడర్లో అత్యవసరాలుంటే అప్పుడు ఎల్ సి అభ్యర్థనను నిరాకరించవచ్చు.

3) ఎల్ సి ఇవ్వాల్సిన సమయంలో ఆపరేటర్ అజాగ్రత్తగా లేకుండా ఉండేందుకు తన పొరపాట్లను తెలిపేందుకు యాప్ సూచనలు చేస్తోంది. తలకి హెల్మెట్ పెట్టుకోవాలి, చేతులకు గ్లౌజులు వేసుకోవాలని, ఎర్త్ రాడ్డు వేయాలని, ఏబీ స్విచ్ ఓపెన్ చేశారా? లేదా అని యాప్ గుర్తు చేస్తుంది.

4) వీటన్నింటిని సబ్ స్టేషన్ ఆపరేట్ ఫొటో తీసి ఎల్ సి యాప్లో అప్లోడ్ చేస్తే.. ఆ ఫొటోను లైన్ మ్యాన్ చూసుకొని ఫొటోలో కనిపిస్తున్న ఫీడర్, ఏబీ స్విచ్ ఓపెన్ చేశారా లేదా అని ధ్రువీకరించుకొని మరమ్మత్తు పనులు చేపడుతాడు.

5) పనిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను లైన్ మ్యాన్ ఎప్పటికప్పుడు యాప్ గుర్తు చేస్తూ హెచ్చరిస్తుంటుంది. ఎక్కడైనా డబుల్ ఫీడింగ్ ఉందా, ఈ ఫీడరు వేరే ఫీడర్లో అనుసంధానం ఉందా.. అని తెలియజేస్తుంటుంది. పని చేస్తున్న క్రమంలో ఎంత మంది సిబ్బంది పనిలో ఉన్నారా అనేది పేర్లతో సైతం యాప్లో లైన్ మ్యాన్ పొందుపర్చాల్సి ఉంటుంది.

6) లైన్ మ్యాన్ విద్యుత్ మరమ్మతు పని పూర్తికాగానే ఆ పనికి సంబంధించిన ఫొటో తీసి యాప్లో పొందుపరిచి ఎల్ సి రిటర్న్ చేయాలి.తద్వారా సబ్ స్టేషన్ ఆపరేటర్ కు ఎల్సీ రిటర్న్ చేయాలని ఆదేశాలు వెళ్తాయి. ఆపరేటర్ ఎల్ సి రిటర్న్ చేసే క్రమంలో ఎర్త్ రాడ్డు తీశారా? లేదా? ఏబీ స్విచ్ ఓపెన్ చేశారా? లేదా? అని యాప్ అడుగుతుంది. అందుకు అంగీకారం తెలిపిన అనంతరం విద్యుత్ యథావిధిగా సరఫరా అవుతుంది.

**-మరమ్మత్తుల సమయంలో ప్రమాదాలకు చోటు లేదు**

**-జి.మహేందర్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,ఎస్ఈ**



రోజురోజుకి టీజీ ఎన్పీడీసీఎల్ ఆన్లైన్ సృష్టి పలుకుతూ ఆన్లైన్ కార్యకలాపాలను నిర్వహిస్తోంది. విధి నిర్వహణలో విద్యుత్ మరమ్మత్తుల సమయంలో ప్రమాదాలను నివారించేందుకు ఎల్ సి (లైన్ క్లియర్) యాప్ ను అందుబాటులోకి తెచ్చిన విద్యుత్ శాఖ తెచ్చింది. గతంలో విద్యుత్ శాఖ కార్యాలయాలలో కాగితంపై ఎల్ సి కి అనుమతులు పొందేవారు.ఆ క్రమంలో అనేక మానవ తప్పిదాలతో విద్యుత్ ప్రమాదాలు జరిగిన ఘటనలు ఉన్నాయి.ప్రస్తుతం ఈ యాప్ ద్వారా ఉన్నత స్థాయి అధికారులకు తెలియకుండా ఎల్ సి తీసుకునే అవకాశం అసలే లేదు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ యాప్ వినియోగంపై ఇప్పటికే 40 శాతం క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్నాం. మరి కొద్ది రోజులలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా నూటికి నూరు శాతం ఎల్ సి యాప్ వినియోగం అమలు చేస్తాం.



## కరిగుట్టల్లో భారీ ఎన్ కౌంటర్

**చర్ల ,07,( ప్రభాతవార్త)**

ఆపరేషన్ కగార్‌లో భాగంగా బచావో కరిగుట్టలు ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాలు నేటికి పదహారు రోజుల తర్వాత భారీ విజయాన్ని సాధించాయి.కరిగుట్టల్లో బుధవారం మావోయిస్టులకు భద్రతా బలగాల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి.ఈ ఎదురుకాల్పుల్లో 19 మంది మావోయిస్టులు మృతిచెందారు.మృతుల్లో 8 మంది మహిళలు ఉన్నారు.మృతుల్లో మావోయిస్టు అగ్రనేతలు ఉన్నట్లు మొదట ప్రచారం జరిగింది.కానీ చత్తీస్‌గఢ్ పోలీసు అధికారులు ధృవీకరించలేదు.మావోయిస్టు రహిత భారత్ ను చూస్తారని 2026 మార్చి కల్లా మావోల అంతం తప్పదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటనకు అనుగుణంగా మావోల ఏరివేత షూరు చేసారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో ఫార్వర్డ్ బేస్ ల నిర్మాణం చేపట్టి వారిని కట్టడి చేసారు.అనంతరం బేస్ లను ఆధారంగా చేసుకొని అబూజ్ మఢ్ నేషనల్ ఏరియా పార్క్ లను చుట్టుముట్టి భారీ ఆపరేషన్ చేపట్టారు.ఈ క్రమంలో అనేక ఎన్ కౌంటర్లు జరిగాయి.దీంతో మావోయిస్టు మనుగడ కష్టమైన తరుణంలో మూడు దఫాలుగా చర్చల ప్రతిపాదన చేసారు.అయినా కేంద్ర చత్తీస్‌గఢ్ ప్రభుత్వాలు చర్చలకు నో చెప్పాయి.పరిస్థితి దాటిపోతుందన్న తరుణంలో సేఫ్ జోన్ కోసం మావోయిస్టుల అగ్రనేతలు కరిగుట్టలకు మకాం మార్చారు.ఆపరేషన్ కరిగుట్టలు చేపట్టిన భద్రతా బలగాలు విస్తృత కూబింగ్ చేపట్టాయి.నేటికి 16 రోజులైంది. ఇప్పటి వరకు 30 మావోయిస్టులు మృతిచెందారు.

**గుట్టలపైనే బలగాలు**

కర్రిగుట్టల పైకి చేరుకున్న భద్రతా బలగాలు అక్కడే మకాం వేసాయి.తాత్కాలికి బేస్ ను ఏర్పాటు చేసి నిత్యం కూబింగ్ ఆపరేటర్ చేపడుతున్నారు. హెలీకాప్టర్ డ్రోన్ల ద్వారా నిరంతరం పర్యవేక్షణ చేస్తూ మావోయిస్టు బంకర్లను స్థావరాలు గుర్తించి వాటిని నిర్వీర్యం చేస్తున్నారు.ఇప్పటికే చాలా గుట్టలను తమ ఆధీనంలోకి తీసుకున్న బలగాలు మరింత దూకుడుగా ముందుకు సాగుతున్నారు.ఈ క్రమంలో ఎన్ కౌంటర్లు చోటుచేసుకుంటున్నాయి.కాగా మృతిచెందిన 22 మందిలో 19 మృతదేహాలను స్వాధీనం చేసుకొని వాటిని బీజాపూర్ తరలించారు.ఎన్ కౌంటర్ ను సిఆర్పీఎఫ్ డిజి జ్ఞానేంద్ర ప్రతాప్ చత్తీస్‌గఢ్ ఎడిజి నక్సల్స్ ఆపరేషన్ వివేకానంద సిన్హా సిఆర్పీఎఫ్ ఐజీ రాకేష్ అగర్వాల్ బస్తర్ ఐజీ సుందర్ రాజ్ పర్యవేక్షి స్తున్నారు.

## నిరుపేద అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు

**-గృహ నిర్మాణ కార్పొరేషన్ ఎండి వి.పి.గౌతమ్**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

నిరుపేదలైన అర్హులకు ఇందిరమ్మ ఇళ్లను అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమని గృహ నిర్మాణ కార్పొరేషన్ ఎండి వి.పి.గౌతమ్ పేర్కొన్నారు.బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి గృహ నిర్మాణ కార్పొరేషన్ ఎండీ వి.పి.గౌతమ్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, అలాగే దరఖాస్తుదారుల పరిశీలన ప్రక్రియపై అన్ని మండలాల ఎంపిడిఓలు, ఏఈలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గృహ నిర్మాణ కార్పొరేషన్ ఎండి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల అర్హులకే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా ఉండాలని, ఇందిరమ్మ ఇళ్లు 600స్క్వేర్ ఫీట్ కన్నా ఎక్కువ కాకుండా, 400స్క్వేర్ ఫీట్‌కన్నా తక్కువ కాకుండా ఇళ్లు నిర్మించాలన్నారు. ఇంటి నిర్మాణానికి ఒక దఫా డబ్బులు కూడా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి నగదు జమ అయ్యిందన్నారు. ఇళ్ల నిర్మాణానికి నూతన పద్ధతులు (కొత్త టెక్నాలజీ) లను ఉపయోగించాలని, వాటిపై అవగాహన పెంపొందించాలని సూచించారు. ఒకటో విడతలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో పురోగతి బాగుందని, పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల మార్కింగ్ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని, ఎప్పటికప్పుడు సర్వే చేసిన వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల అర్హుల ఎంపిక కోసం చేపట్టిన సర్వేను వేగవంతం చేయాలన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలకు నేడు శంకుస్థాపన

**మంత్రులు దామోదర్ రాజనర్సింహా, తుమ్మల, పొంగులేటి, కోమటిరెడ్డి రాక**

**నేడు జరిగే డిప్యూటి సీఎం, మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి**

**ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వద్ద ఏర్పాట్లను తనిఖీ**

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

ఖమ్మం, మే 07, ప్రభాత వార్త :నేడు (మే 8) న నిర్వహించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవన నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమం, మంత్రుల పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా



కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని తనిఖీ చేశారు. డిప్యూటీ సీఎం, మంత్రుల పర్యటన ఏర్పాట్లను ఆదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, మాతా శిశు సంరక్షణ కేంద్రం, జిల్లా ఆసుపత్రిని కలియతిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. రోగులు, వారి బంధువులతో మాట్లాడారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మే 8న జిల్లాలో వైద్యారోగ్యశాఖ సంబంధించిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు దామోదర్ రాజనర్సింహా, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పార్లమెంట్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొంటారని తెలిపారు. పర్యటనలో భాగంగా నూతనంగా నిర్మించే ప్రభుత్వ వైద్య కళాశాల భవనాలకు శంకుస్థాపన, పబ్లిక్ మీటింగ్ లో పాల్గొని, తర్వాత ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శిస్తారని, వైద్య ఆరోగ్య శాఖ పనితీరుపై జిల్లా కలెక్టరేట్ లో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని కలెక్టర్ వివరించారు. మంత్రుల సమీక్ష నేపథ్యంలో అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని, సంబంధించిన పూర్తి వివరాలతో హాజరుకావాలని కలెక్టర్ సూచించారు. ఖమ్మం జిల్లా ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు, స్టాఫ్, రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణ ప్రతిపాదనలు సిద్ధం చేసుకొని వివరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, వైద్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కుర్నవల్లి రైతులకు కోపం వచ్చింది..

## - తల్లాడలో గన్నీసంచుల కోసం రోడ్డెక్కి రాస్తా రోకో...

## - తహశీల్దార్ హామీతో ఆందోళన విరమణ....

తల్లాడ, మే 07, ప్రభాతవార్త

గత పది రోజుల నుంచి ధాన్యం కల్లాల్లో ఆరబోసి గన్నీ సంచుల కోసం ఎదురుచూసిన ప్రయోజనం లేకుండా పోవడంతో మండల పరిధిలోని కుర్నవల్లికి చెందిన రైతులు తల్లాడ రింగ్ రోడ్ సెంటర్లో ఆందోళన చేపట్టారు. ఆందోళన విరమించమని ట్రైనీ ఎస్సై వెంకటేష్ సిబ్బందితో వెళ్ళి ఆందోళనను విరమించమని కోరుతుండగా ఓ రైతు కాళ్ళు పట్టుకుని తమకు గన్నీ సంచులు ఇప్పించండి.. లేదంటే పురుగు మందులు ఇవ్వండి.. ఆత్మహత్యలు చేసుకుంటామని ప్రాధేయపడటంతో సమీపంలో ఉన్న రైతులకు ఏఐకెఎస్ మద్దతు తెలిపింది. గత పది రోజుల నుండి గన్నీ సంచుల కొరత ఉందని విన్నవిస్తుండగా మరో వైపు మిల్లర్లతో జిల్లా అధికారులు కుమ్మక్కవడం వలన బస్తాకు 5 కిలోలు తరుగు తీస్తున్న పట్టించుకునే స్థితిలో లేకపోవడంతో రైతు పరిస్థితి దయనీయంగా మారింది. డివిజన్ సిపిఐ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, తల్లాడ మండల సిపిఎం కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు ధ్వజమెత్తారు. రైతు పరిస్థితి రోజు రోజుకు దిగజారుతున్నా జిల్లా యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని, జిల్లా అధికారులు గన్నీ సంచులు మంజూరు చేసే దాకా ఆందోళన విరమించేది లేదని భీష్మించుకోవడంతో ఓ దశలో ఆందోళన ఉధృతంగా మారింది.



న్యాయం చేస్తా.. సమ్మె విరమించండి...

- తహశీల్దార్....

గన్నీ సంచుల కొరత ఉందని రైతులు తన దృష్టికి కూడా తీసుకువచ్చారని, తాను కల్లూరు ఆర్డిఓ రాజేంద్రగౌడ్‌తో పాటు జిల్లా సివిల్ సప్లై అధికారులతో మాట్లాడటం జరిగిందని వారు త్వరలోనే గన్నీ సంచులు మంజూరు చేస్తామని హామి ఇచ్చారని, రైతులకు చెప్పగా వారు స్పష్టమైన హామి ఇస్తేనే ఆందోళన విరమిస్తామని చెప్పగా తహశీల్దార్ సురేష్‌కుమార్ రైతుల సమక్షంలో ఆర్డిఓతో మాట్లాడగా గన్నీ సంచులు సాయంత్రం వరకు రైతులకు అందజేస్తామని హామి ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఏది ఏమైనా కుర్నవల్లి రైతుల బస్తాల కోసం తల్లాడ వచ్చి ఆందోళన చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ కార్యక్రమంలో ఎస్సై రాఘవులు, షేక్ మస్తాన్, కుర్నవల్లి రైతులు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## విద్యుత్ తీగలు తగిలి యువతి మృతి...



సత్తుపల్లి మే 7 ప్రభాతవార్త :

పొలంలో గేదెల మేపుకుంటూ వెళ్తూ వేలాడుతున్న విద్యుత్తు తీగలు తగలడంతో యువతి అక్కడకక్కడే మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో బుధవారం జరిగింది. ఏ ఎస్ ఐ ప్రతాపరెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని కృష్ణాపురం గ్రామానికి చెందిన భూక్య బేబీ( 30) అనే యువతి తన గేదెలు కాసుకుంటూ సమీపంలోని రాధాబాబు వరి పొలంలోకి వెళ్ళగా అక్కడ విద్యుత్ తీగలు కిందకు జారి ఐదు అడుగులు ఎత్తు ఉండగా అవి చూడకుండా బేబీ వెళుతుండగా తీగలుతలకు తగలటంతో విద్యుత్ ప్రమాదానికి గురై ఆమె అక్కడకక్కడే మృతి చెందినట్లు ఏఎస్ఐ ప్రతాపరెడ్డి తెలిపారు. మృతురాలు అన్న భూక్య సురేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

## వడదెబ్బ తగిలి మాజీ సర్పంచ్ రాచమల్ల మృతి...

### - సంతాపం తెలిపిన డాక్టర్ మట్టా....



మాజీ సర్పంచ్ ఫైల్ ఫోటో

సత్తుపల్లి మే 7 ప్రభాతవార్త :

సత్తుపల్లి మండలం గంగారం గ్రామానికి చెందినసీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ రాచమల్ల సత్యనారాయణ (75) సొంత పనిపై ఖమ్మం వెళ్లి వడదెబ్బ గురై బుధవారం మృతి చెందారు. కుటుంబీకులు తెలిపిన వివరాలు ప్రకారం ఆరోగ్యంగా ఉన్న సత్యనారాయణ ఖమ్మం కోర్టు పనిపై ఎల్లగా తీవ్రమైన ఎండ వేడికి ఆయన వడదెబ్బ కు గురై అనంతరం బ్రెయిన్ స్ట్రోక్ రావటంతో బుధవారం మృత్యువాత గురైనట్లు కుటుంబీకులు తెలిపారు. 1993 నుంచి 2000 సంవత్సరం వరకు దాదాపు ఆరు సంవత్సరాలు వరకు కాంగ్రెస్ పార్టీ నుండి గంగారం సర్పంచ్ గా పదవి లో కొనసాగారు. ఈయనకు ఇద్దరు కుమారులు కుమార్తె సంతానం. మాజీ సర్పంచి రాచమల్ల సత్యనారాయణ మృతి చెందిన విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మండల పార్టీ అధ్యక్షులు శివ వేణు ప్రముఖ ఆర్య సంఘ నాయకులు కొత్తూరు ప్రభాకర్ రావు బుధవారం గంగారంలోని ఆయన స్వగృహానికి వచ్చి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకుసానుభూతి. తెలిపారు. ఆయనతోపాటు గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు, వ్యాపారవేత్త దాసరి మధుమోహన్ రెడ్డి టీం సభ్యులు కోలగట్ల చెన్నారావు కావేటి అప్పారావు కరాటే రమేష్ తదితరు లు హాజరై రాచమల్ల సత్యనారాయణ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

# 17.5 కేజీల గంజాయి పట్టివేత

## - బజాజ్ పల్సర్ స్వాధీనం..ఇద్దరు అరెస్ట్

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



ఆంధ్రఒరిస్సా సరిహద్దు అటవీ ప్రాంతం నుంచి భద్రాచలం మీదుగా బజాజ్ పల్సర్ బండిలో గోదావరిఖని కి అక్రమంగా తరలిస్తున్న గంజాయిని బుధవారం జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం పోలీసులు పట్టుకున్నారు.గంజాయి అక్రమ రవాణా సమాచారం మేరకు, కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీమ్ భద్రాచలం లోని కూనవరం రోడ్డు లో తనిఖీలు చేపట్టి అక్రమ రవాణా గుర్తించి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద ద్విచక్ర వాహనం (బజాజ్ పల్సర్) మరియు ఎండు గంజాయిని, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొన్నారు. గంజాయి తూకం వేయగా 17.5 కేజీలు ఉన్నట్లు దాని విలువ రూ.8.75 లక్షలుగా నిర్ధారించారు.ఈ తనిఖీల్లో ఎస్.ఐ గౌతమ్ సిబ్బంది రామకృష్ణ గౌడ్, హబీబ్ పాషా, వెంకట నారాయణ, సుమంత్, శ్రావణి, పార్థసారథి, రమేష్ పాల్గొన్నారు.

# ఇరువురు యువకులు అదృశ్యం

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



సాయిబాబు



రిషి

భద్రాచలం పట్టణంలోని పోలీసు స్టేషన్లో 27 సంవత్సరాలు గల కుంచెం సాయిబాబు, 19 సంవత్సరాలు గల తరపట్ల రిషి అనే ఇరువురు యువకులు అదృశ్యమైన కేసులు బుధవారం నమోదు అయ్యాయి. వివరాలలోకి వెళితే ... కుక్కునూరు మండలం దామరచర్లకు చెందిన సాయిబాబు ఈ నెల 9వ తేదీన తన వివాహం దృష్ట్యా తన అక్క శ్రావణిని ఆహ్వానించేందుకు ఈ నెల 4వ తేదీన భద్రాచలం వచ్చి తిరిగి తన స్నేహితుడి ద్విచక్రవాహనంపై వెళ్ళాడని, నాటి నుంచి తన తమ్ముడి ఆచూకీ లభ్యం కాలేదని, బంధువులను ఆరా తీయగా మా ఇంటికి రాలేదని బదులిచ్చారని సాయిబాబు సోదరి ధనియాకుల శ్రావణి పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఇంటి నుంచి వెళ్ళినప్పుడు నలుపు రంగు టీషర్టు, బూడిద రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని, 6 అడుగుల ఎత్తు, చామన ఛాయ రంగు కలిగి ఉంటాడని, గుర్తు పట్టుటకు గాను కుడి చేతిపై అమ్మనాన్న అనే పచ్చ ఉంటుందని ఫిర్యాదులో తెలిపింది. అదేవిధంగా రిక్షా కాలనీకు చెందిన తరపట్ల రిషి అనే 19 సంవత్సరాలు కలిగిన యువకుడు ఈ నెల 6వ తేదీన తల్లిదండ్రులకు చెప్పకుండా ఇంట్లో నుంచి వెళ్ళిపోయాడని, కుటుంబసభ్యులను, స్నేహితులను ఆరా తీయగా తెలియదని బదులిచ్చారని రిషి తల్లిదండ్రులు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేపట్టారు. ఎవరికైనా అదృశ్యమైన వారి ఆచూకీ తెలిస్తే 8712682107ను సంప్రదించి సమాచారం అందించాలని పట్టణ పోలీసులు కోరారు.

# ఏసిపి మాతృమూర్తి భౌతిక కాయానికి నివాళులర్పించిన డిసిసిబి డైరెక్టర్ మల్లిబాబు

కామేపల్లి, మే 7 ప్రభాతవార్త:



హనుమకొండ ఏసిపి బానోత్ నందిరామ్ మాతృమూర్తి బానోతు చిట్యాలి (90) అనారోగ్యంతో బుధవారం వారి స్వస్థలం కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో మరణించారు.వారి భౌతిక కాయాన్ని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ సందర్శించి పూల మాలవేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు ప్రశాంతత చేకూరాలని,వారి కుమారులు భాను శ్రీను, బానోత్ రాములు, బానోతు లచ్చిరాం, బానోత్ నందిరాం ల కుటుంబాలను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. కన్నతల్లి లేని లోటు కుటుంబానికి ఎంతో తీవ్ర మనోవేదనకు గురిచేస్తుందని మల్లి బాబు యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో భానోత్ నరసింహా నాయక్, భూక్యా నాగేంద్రబాబు నాయక్, పాటిబండ్ల ప్రసాద్, బానోతు ల చ్చిరాం,దేరంగుల తిరపయ్య, రాయల నాగ శంకర్, భూక్యా వీరన్న, ధరావత్ రవి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కబడ్డీ పోటీలకు లోకేష్ రామ్ చరణ్ ఎంపిక

## - నేటి నుండి మహారాష్ట్రలో పోటీలు

## - తెలంగాణ నుండి లోకేష్ రామ్ చరణ్ ప్రాతినిధ్యం

## - హర్షం వ్యక్తం చేసిన క్రీడాకారులు, గ్రామస్తులు

## - అభినందించిన ప్రిన్సిపాల్, అధ్యాపకుల బృందం

కామేపల్లి, మే 7 ప్రభాతవార్త :



కామేపల్లి మండలం కెప్టెన్ బం జర గ్రామానికి చెందిన ఈసం లోకేష్ రామ్ చరణ్ మహా రా ష్ట్రలో డియోలో జిల్లా విదర్భ ప్రాంతంలో 51వ,అండర్ 20 జూనియర్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో గురువారం పాల్గొననున్నారు.అముచ్చర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండి యా నిర్వహించు జాతీయ పోటీల్లో తెలంగాణ జట్టు నుం డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. లోకేష్ రామ్ చరణ్ ఎంపిక ప ట్ల ఖమ్మం జిల్లా కబడ్డీ ప్రధాన కార్యదర్శి బండ్ల రాంబాబు బుధవారం హర్షం వ్యక్తం చేశారు.అదే విధంగా సీటీ డబ్ల్యూ ఆర్ జె సి గుండాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో బైపిసి పూర్తి చేసుకున్న ఈ క్రీడాకారుడు పట్ల ఆ కాలేజీ ప్రిన్సిపాల్, అధ్యాపకుల బృందం, ఫిజికల్ డైరెక్టర్ హర్షం వ్యక్తం చేశారు.

# మంత్రి దృష్టికి దుమ్ముగూడెం మండల సమస్యలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండలంలో బుధవారం పర్యటించిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరావుకు వివిధ రాజకీయ పార్టీ నాయకులు దుమ్ముగూడెం మండలంలోని నెలకొన్న ఉన్న సమస్యలను పరిష్కరించాలంటూ వినతిపత్రం సమర్పించారు. సీపీయం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యుడు యలమంచి వంశీకృష్ణ, మంత్రిని కలిసి దుమ్ముగూడెం మండలంలోని 37 గ్రామపంచాయతీలలో ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, త్రాగునీరు, సాగునీరు, అంతర్గత రోడ్లు, ఇందిరమ్మ కాలనీలు, కొత్త రేషన్‌కార్డులు, ప్రగళ్ళపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ అభివృద్ధి, అటవీ హక్కుల గుర్తింపు చట్టం ప్రకారం రైతులకు హక్కు పత్రాలు మంజూరు తదితర సమస్యలు పరిష్కరించాలంటూ మంత్రికి వినతిపత్రాన్ని సమర్పించారు.

**-సీపీఐ ఆధ్వర్యంలో**

మంత్రి పొంగులేటి పర్యటనను పురస్కరించుకుని నర్సాపురం గ్రామం వద్ద సీపీఐ పార్టీ నాయకులు రావులపల్లి రవికుమార్, కిలిమి ఎల్లారెడ్డి, పాకా వెంకటేశ్వరరావులు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మంత్రికి సమీపించారు. భద్రాచలం, చర్ల ప్రధాన రహదారి తూరుబాక గ్రామ సమీపంలో వంతెన శిథిలావస్థకు చేరి రహదారి సౌకర్యం సరిగ్గా లేక వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే నూతన వంతెన నిర్మాణం చేపట్టాలని మంత్రికి





విన్నవించారు.

**-సీనియర్ కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన మంత్రి**

దుమ్ముగూడెం మండలం నర్సాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పూజారి సూర్యచంద్రరావు కుటుంబసభ్యులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. ఇటీవల పూజారి సూర్యచంద్రరావు తండ్రి పూజారి వీరభద్రారావు అకాల మృతిచెందారు. ఈ సందర్భంగా ఆ కుటుంబాన్ని పరామర్శించి సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. కుటుంబానికి అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సాపురం మాజీ సర్పంచ్ వర్సా శివరామకృష్ణ, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు అమరవాది ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## అల్లూరి సీతారామరాజుకు బీజేపీ ఘననివాళి

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



బుధవారం మన్యం దొర అల్లూరి సీతారామరాజు వర్ధంతిని పురస్కరించుకుని బీజేపీ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్‌లోని అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద ఘననివాళులు అర్పించారు. ముందుగా పూలమాల వేసి అల్లూరి సీతారామరాజు బ్రిటిల్ పాలకులపై చేసిన తిరుబాటు గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మ, జిల్లా నాయకులు నిడదవోలు నాగబాబు, సీనియర్ నాయకులు ములిశెట్టి రామ్మోహన్‌రావు, మండల అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, చెల్లుబోయిన వెంకన్న, పీసీ కేశవ్, బోడ సత్యనారాయణ, త్రిబుల్‌ఎక్స్ చక్రవర్తి, తెలగాని సురేష్, మండల నాయకులు మత్యాల చంద్రశేఖర్, అల్లాడి వెంకట సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జాన్విత్ క్రిసో లైట్‌ను ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి దంపతులు

**బూర్గంపహాడ్, మే 8 ,ప్రభాతవార్త:**



బూర్గంపహాడ్ మండల పరిధిలోని సోంపల్లి గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు బర్ల జోషి, వినిత దంపతులు కుమారుడు జాన్విత్ క్రిసోలైట్ను మండల మాజీ జెడ్పిటిసి దంపతులు కామిరెడ్డి శ్రీలత, రామకొండారెడ్డి దంపతులు వారి స్వగృహంలో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సోంపల్లి గ్రామ పంచాయితీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బోరెం శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ తోకల అనిత, బిఆర్ఎస్ పార్టీ నాయకులు దనుగూరి నాగేశ్వరరావు, కనుకు సీతయ్య, నస్కూరి అరవిందస్వామి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ గిరిజన బీ. ఎడ్, కళాశాలలో నూరు శాతం ఉత్తీర్ణత

**భద్రాచలం, ప్రభాతవార్త :**

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న ప్రభుత్వ గిరిజన బీ. ఎడ్,కళాశాలలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు యూనివర్సిటీ పరీక్షా ఫలితాలలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.యం. వీరనాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. 2024-2026 బ్యాచ్ కి చెందిన మొదటి సెమిస్టర్ విద్యార్థులు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించారు. 2023 -2025 విద్యార్థులు రెండోవ సెమిస్టర్ మరియు మూడోవ సెమిస్టర్ నందు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించినట్లు ఆయన తెలిపారు. గిరిజన విద్యార్థుల కోసం దేశంలోనే ప్రత్యేక నిబంధనలతో ఏర్పాటు చేసిన ఏకైక కళాశాల స్థాపన దగ్గర నుండి ఇప్పటివరకు 25 సంవత్సరాలు పూర్తి చేసుకొని గిరిజన విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తూ... ఉత్తమ కళాశాల గా గుర్తింపు పొందినదని తెలిపారు. యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ఫలితాలతో.. అత్యుత్తమ ఉపాధ్యాయ శిక్షణా కళాశాలగా గుర్తింపు పొందినదని అన్నారు. ఐ టీ.డి.ఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్, డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మ అధ్యాపక బృందాన్ని విద్యార్థులను అభినందించారు. మున్ముందు మరింత పటిష్టమైన విద్యా ప్రణాళికతో గిరిజన విద్యా కళాశాలలో ఉత్తమ శిక్షణ అందించుటకు ప్రయత్నం చేస్తామని ప్రిన్సిపాల్ అన్నారు. గిరిజన బీ. ఎడ్, కళాశాల అత్యుత్తమంగా నిర్వహించుటకు సహాయ సహకారాలు అందిస్తున్న ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్, డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మ, కళాశాల పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.యం.వీరనాయక్ తెలిపారు.

## పట్టణ సమస్యలు పరిష్కరించాలని మంత్రికి సీపీయం వినతి

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణంలో అపరిష్కృతముగా ఉన్న సమస్యలను వరిష్కరించాలని, సుభాష్ నగర్ కాలనీ శివారు పొడిగింపు కరకట్టను వెంటనే పూర్తి చేయాలని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఎం భద్రాచలం పట్టణం కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ గోదావరి వరద ముంపు నుండి రక్షణ కోసం సుభాష్ కాలనీ శివారు ప్రాంతంలో పొడిగిస్తున్న కరకట్టను మే నెల చివరి నాటికి పూర్తి చేయాలని అన్నారు.. గత నెల రోజులుగా సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలోని అన్ని వార్డులలో ఇంటింటి సర్వే నిర్వహించిందని సొంత ఇల్లు లేని ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారని అర్హులైన పేదలందరికీ రాజకీయ జోక్యం లేకుండా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. భద్రాచలం పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక గందరగోళంగా జరుగుతోందని అనేకమంది అనర్హులకు ఇండ్లు మంజూరు కావడంతో నిజమైన అర్హులైన ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. పట్టణంలోని శివారు కాలనీలలో విద్యుత్తు స్తంభాలు లేక చీకటిలో మగ్గుతున్న పరిస్థితి నెలకొని ఉందని తక్షణమే కొత్తగా స్తంభాలు వేయాలని అన్నారు.. అవసరమైన ప్రాంతంలో డ్రైన్లు, సిసి రోడ్లు నిర్మించాలని అన్నారు. వినతి పత్రం అందించిన వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు సత్తిబాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో ఉద్యమిద్దాం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**




మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు తెల్ల దొరలపై చేసిన ఉద్యమ స్ఫూర్తితో గిరిజనులపై జరుగుతున్న అరాచకాలు, అన్యాయాలపై ఉద్యమిద్దామని సీపీఐ (ఎం.ఎల్) మాస్‌లైన్ డివిజన్ నాయకుడు సాయన్న, మండల నాయకుడు కొమరం వెంకటరాజులు అన్నారు. బుధవారం అల్లూరి సీతారామరాజు 95వ వర్ధంతి సందర్భంగా ఆ పార్టీ నాయకుడు కొముురం బాబు అధ్యక్షతన సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ... విప్లవ వీరులు, అమాయక గిరిజనులతో వెట్టి చాకిరి చేయిస్తూ, డబ్బులు ఇవ్వకుండా, గాసం పోయకుండా ఉన్న వారిని కొరడాలతో కొట్టడం ఈపులకు రాళ్ళను, బండలను కట్టి లాగించడం లాంటి అరాచకత్వాన్ని చూడలేక గిరిజనుల పక్షాన నిలబడి బాణాలు ఒదిలిన అల్లూరి సీతారామరాజు ఆశయాల సాధన కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీర్రాజు, కొమరం బాబు, లక్ష్మి, శ్యామల, సీత తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ మంచినీటి సరఫరాలో అంతరాయం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలంలో గురువారం నుంచి మిషన్ భగీరథ ద్వారా అందజేస్తున్న మంచినీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మిషన్ భగీరథ ఉపకార్యనిర్వహక ఇంజనీర్ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. పర్ణశాల ఇంటేక్‌వెల్ పూడిక తీత పనుల దృష్ట్యా ఈ అంతరాయం ఏర్పడుతుందని, దీంతో ప్రతి రోజు సాయంత్రం సరఫరా చేసే మంచినీరును రోజు విడిచి రోజు సరఫరా చేయడం జరుగుతుందని తెలియజేశారు. కావున ప్రజలు గమనించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు గావించి సహకరించాలని కోరారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# వలస ఆదివాసీలకు ఎస్టీ కుల ధృవీకరణ పత్రాలు మంజూరు చేయాలి

**- ఆదివాసీ గూడెల్లో మౌలిక వసతులు కల్పించండి**

**- గిరిజనుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

కొత్తగూడెం టౌన్, మే 7 - ప్రభాతవార్త:

రెండు దశాబ్దాలకుపైగా పెనగడప అటవీ ప్రాంతాల్లో స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న ఆదివాసీలకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు. చుంచుపల్లి మండలం, పెనగడప గ్రామపంచాయతి పరిధిలోని పాలవాగు, జగ్గారం, మర్రిగూడెం, గడ్డిగుట్ట ఆదివాసీ గ్రామాల ప్రజల సమావేశం బుధవారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన సాబీర్ పాషా వలస ఆదివాసీలను ఉద్దేశించి మాట్లాడారు. ఇతర రాష్ట్రాలనుంచి దశాబ్దాల క్రితం గిరిజన ఆదివాసీలు స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారని, వీరికి రెవిన్యూ శాఖా ద్వారా ధ్రువీకరణ పత్రాలు జారిచేయడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. జిల్లాలో 150కి పైగా ఆదివాసీ గూడేలు ఉన్నాయని, వీరిని స్థానికులుగా గుర్తించాల్సిన అవసరం ఉందని, వీరు విదేశీయులు కాదన్నారు. ఆదివాసీ గ్రామాల్లో




వారికి కావాల్సిన త్రాగునీరు, రోడ్లు, విద్యుత్ వంటి సౌకర్యాలతో పాటు వైద్య సదుపాయం అందుబాటులోకి తెచ్చేవిదంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో సిపిఐ నాయకులు నీడాల సుధాకర్, కట్టా ఉదయ్, మన్నే వీరభద్రరావు, లక్ష్మణరావు, మన్నే మనోజ్ కుమార్, ఆదివాసీలు ముడివి భీమా, ముడివి చుక్కయ్య, చోడేమ్ భీమా, బాలరాజు, కొమరం భీమా, పద్దం నంద, పొడెం చందు తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన ఎమ్మెల్యే కూనంనేని కృషి

**- నీటి ఎద్దడి నివారణకు రూ.8.92 కోట్లు డీఎంఎఫ్‌టీ నిధులు మంజూరు**

**- తీరనున్న నియోజకవర్గ ప్రజల నీటి కష్టాలు**

**- తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే**



కొత్తగూడెం, మే 7 - ప్రభాతవార్త:

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేపెట్టాలనే లక్ష్యంతో స్థానిక శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు చేసిన కృషి ఫలించింది. కూనంనేని ప్రతిపాదన మేరకు నియోజకవర్గంలో నీటి సమస్య పరిష్కారంకోసం డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ ఫండ్ (డిఎంఫ్టి) ద్వారా రూ.8.92 కోట్లు మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ నిధులతో ట్యాంకులు, పంపు హౌజులు, సంపులు, నూతన పైపు లైన్లు, పైపులైన్ల మరమ్మత్తులు, బోర్లు ఏర్పాటు చేయనున్నారు. కోయగూడెం, సోలెంగుంపు, శేషయ్య గుంపు, ఉప్పరిగూడెం, నర్సింహసాగర్, నారంగ్ తండా, నిమ్మలగూడెం, సింగభూపాలెం, పెనుబల్లి, సాటివారిగూడెం, కరిగెట్టు, సరెకల్లు గ్రామాల్లో నెలకొన్న నీటి సమస్య పరిష్కారంకోసం రూ.2.92కోట్లు మంజూరుకాగా, చుంచుపల్లి మండలానికి రూ.1.70కోట్లు, సుజాతనగర్ మండలానికి రూ.1.40కోట్లు, లక్ష్మీదేవిపల్లి మండలానికి రూ.1.53కోట్లు, పాల్వంచ మండలానికి రూ.1.37కోట్లు మంజూరు కాగా ఈ నిధులతో 71పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు, డిఎంఎఫ్టి ద్వారా మంజూరైన రూ.8.92కోట్ల విలువచేసే పనులు త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేస్తామని, కాలకతీతంగా ప్రజలకు నీటిని అందించడమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో నీటి సమస్య పరిష్కారంకోసం కృషి జరుగుతోందని, ఎక్కడా నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ట్యాంకుల ద్వారా నీటి సరఫరా చేపట్టి ప్రజల నీటి కష్టాలు తీర్చాలని మున్సిపల్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. మంజూరైన రూ.8.92 పనులు పూర్తయితే నియోజకవర్గంలో నీటి సమస్య ఉండదని కూనంనేని స్పష్టం చేశారు. నీటి సమస్య పరిష్కారంకోసం పెద్దమొత్తంలో నిధులు రాబట్టడం పట్ల కూనంనేని ప్రజల నుంచి హర్షం వ్యక్తం చేశారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

రుద్రంపూర్, మే 7 - ప్రభాతవార్త:

వీకే వర్క్‌షాప్‌లో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ నాయకులు డిప్యూటీ జనరల్ మేనేజర్ (డీజీఎం) శ్రీకాంత్‌కు మెమొరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జునరావు, వైస్ ప్రెసిడెంట్ కత్తర్ల రాములు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పిట్ కార్యదర్శి మధు కృష్ణ మాట్లాడుతూ వర్క్‌షాప్‌లోని కార్మికుల సమస్యలపై పిట్ కమిటీ ఆధ్వర్యంలో చర్చించిన పలు అంశాలను డీజీఎం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా, తీవ్రమైన వేసవి దృష్ట్యా వర్క్‌షాప్‌లో సౌకర్యాలు మెరుగుపరిచే వరకు కార్మికులకు ట్రీషిఫ్ట్ ఇవ్వాలని, కూలర్లు, మజ్జిగ ప్యాకెట్లు, మంచి నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా, వర్క్‌షాప్‌లో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న స్థానిక కార్మికులతోనే టెండల్ మరియు టెండాల్ సూపర్వైజర్ ఖాళీలను భర్తీ చేయాలని, అదే పద్ధతిలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న టెండల్ పోస్టులను భర్తీ చేసి స్థానిక కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ వేసవిలో వర్క్‌షాప్ నుండి సత్తుపల్లి వెళ్లే కార్మికుల కోసం ఏసీ సౌకర్యం ఉన్న వాహనాన్ని ఏర్పాటు చేయాలని, బైక్ స్టాండ్ సౌకర్యం కల్పించాలని, గుండె జబ్బులు , వివిధ ఆరోగ్య కారణాల వల్ల శస్త్ర చికిత్సలు జరిగి సర్జరీ దగ్గరపడి విధిలేని పరిస్థితుల్లో ఫిట్ ఫర్ సర్ఫేస్ గా మారి వయోభారంతో పనులు చేసుకుంటున్న సీనియర్ కార్మికుల మీద పని భారం



తగ్గించాలని బరువు గల వస్తువులు ఎత్తడానికి ఫోర్క్ లిఫ్టర్ వాహనాలను సమకూర్చాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి నెల సేఫ్టీ కమిటీ సమావేశాలు నిర్వహించాలని, క్యాంటీన్ సౌకర్యాన్ని క్యాంటీన్ కార్మికులకు, అప్రెంటిస్‌లకు మరియు డీఎల్ఆర్ కార్మికులకు అందేలా చూడాలని కోరారు. కొత్త క్యాంటీన్‌ను నిర్మించి అక్కడి నుంచే జీఎం ఆఫీస్, ఆర్సీహెచ్‌పీ, ఎస్ పీసీ తదితర విభాగాలకు ఆహారం సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. పైన తెలిపిన సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐటీయూసీ నాయకులు డీజీఎంకు మెమొరాండం అందజేశారు. కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన డీజీఎం శ్రీకాంత్ తప్పకుండా వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జునరావు, వైస్ ప్రెసిడెంట్ కత్తర్ల రాములు, పిట్ కార్యదర్శి మధు కృష్ణ, పిట్ కమిటీ సభ్యులు ఆది రాజేందర్, కరుణాకర్, గౌరీ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బకి దెబ్బ తీసిన భారత సైనికులకు నా సెల్యూట్

**- ఆళ్ళ మురళి**

కొత్తగూడెం టౌన్, మే 7 - ప్రభాతవార్త:

బుధవారం భారత ఆర్మీ అమలు చేసిన ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్‌లో ఉన్న 9 ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేయడం భారత ప్రజలందరికీ గర్వకారణమని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి అన్నారు. దేశాన్ని కాపాడేందుకు ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న మన భారత ఆర్మీ జవాన్లకు ఆయన హృదయ పూర్వక అభినందనలు తెలిపి వారికి ఘనంగా సెల్యూట్ తెలిపారు. మన దేశ ఆర్మీ తలుచుకుంటే పాకిస్తాన్‌ను చీమల మాదిరిగా నలిపేయగలదన్న విషయాన్ని ఈ ఆపరేషన్ ద్వారా దేశ శత్రువులకు స్పష్టమైన సందేశం ఇచ్చిందన్నారు. ఏనాడు అనవసరంగా భారతదేశం వేరే దేశాలపైకి దాడి చేయలేదని అదే సమయంలో మన దేశంలో అమాయకుల పట్ల ముష్కరులు చేసే దాడులకు ధీటైన సమాధానం ఇవ్వడంలో వెనుకడుగు వేయదన్నారు. భారతదేశం మౌనంగా ఉందంటే అది బలహీనత కాదని మన సహనమన్నారు. పహల్గాం లాంటి ఘటనలు మళ్లీ తలెత్తే పరిస్థితి వస్తే, ఈసారి భారతదేశ ఆర్మీ చేతిలో పాకిస్తాన్ బలి అవ్వక తప్పదన్నారు. పాకిస్తాన్‌లో ఉన్న ఉగ్రవాద శిబిరాలకు ఇది గట్టి హెచ్చరిక అన్నారు.

# సమిష్టిగా ఉంటేనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

**- ఎర్రజెండానే పేదవర్గాల అండ**

**- కూనంనేని కృషితో బ్రిడ్జి, రోడ్ల నిర్మాణానికి రూ.6.32 కోట్లు మంజూరు**

కొత్తగూడెం టౌన్, మే 7 - ప్రభాతవార్త:




గ్రామీణ ప్రజలు రాజకీయాలకు అతీతంగా సమిష్టిగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. చుంచుపల్లి మండల పరిధిలోని పెనుబల్లి గ్రామాన్ని సిపిఐ ప్రతినిధిబృందం బుధవారం సందర్శించి గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించారు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎర్ర జెండానే పేదవర్గాలకు, గ్రామీణ ప్రజలకు అండగా ఉంటుందని, సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు. పెనుబల్లి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధానమైన రహదారి సమస్యను గుర్తించిన స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పెనుబల్లి బ్రిడ్జి పునర్నిర్మాణానికి రూ.6కోట్లు మంజూరు చేశారని, అదేవిధంగా గ్రామంలో రూ.32లక్షల వ్యయంతో అంతర్గత రహదారులు, డ్రైన్లు నిర్మించడం జరిగిందన్నారు. పెనుబల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయించి 150మంది ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. సమస్యలను గుర్తించి వాటి పరిష్కారంకోసం కృషి చేయాల్సిన బాధ్యత కమ్యూనిస్టు కార్యకర్తలపై ఉందని గుర్తు చేశారు. సమావేశంలో నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, కిలారు ప్రసాద్, భవాని, ఇనుములా నర్సింహా రావు, బి భాస్కర్, బి కిరణ్, శరభ చారి, ఈ శ్రీను మురళి, పశయ్య, గాదె వెంకన్న, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భారత సైన్యానికి కృతజ్ఞతలు తెలియజేసిన కాపు సీతాలక్ష్మీ, కాపు కృష్ణ

**- ఆపరేషన్ సిందూర్‌పై స్పందన**

రుద్రంపూర్, మే 7 - ప్రభాతవార్త:



పాకిస్తాన్, పీఓకేలోని ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం "ఆపరేషన్ సిందూర్" పేరిట మెరుపుదాడులు జరపడం దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా ఈ సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించినట్లు రక్షణ శాఖ ప్రకటించింది. ఈ నేపథ్యంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన బీఆర్ఎస్ నాయకురాలు మరియు మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, టిబిజికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ భారత సైన్యకు అభినందనలు తెలిపారు. పహల్గాం దాడికి ఇదే సరైన ప్రతికారం. మన సైన్యం ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడం గర్వకారణం. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పాకిస్తాన్‌లోని ఉగ్ర శిబిరాలు, మౌలిక సదుపాయాలను పూర్తిగా తొలగించాలి" అని వారు పేర్కొన్నారు.తమ అభిప్రాయాన్ని "జై హింద్!" అంటూ ముగించిన ఈ నేతలు, దేశ భద్రత కోసం ప్రాణాలను సైతం త్యాగం చేస్తున్న సైనికుల పట్ల కృతజ్ఞత వ్యక్తం చేశారు.

# ఘనంగా శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 332వ ఆరాధన మహోత్సవం...

**- పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**- వెయ్యి మంది భక్తులకు అన్నదానం**

పాల్వంచ టౌన్, మే 7 – ప్రభాతవార్త:





శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 332 వ ఆరాధన మహోత్సవాలను పాల్వంచలో ఘనంగా నిర్వహించారు. పాల్వంచ మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామ పరిధి విరాట్ నగర్ లోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో బుధవారం ఆరాధన మహోత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం ప్రధాన పూజారి పెద్దోజు నాగా చారి, ఆరిందల యశ్వంత్ శర్మ ల ఆధ్వర్యంలో స్వామివారి మూల తంత్ర హోమ కార్యక్రమం, సజీవ సమాధి ఘట్టం, పల్లకి సేవ వంటి పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు చేశారు.

ఈ సందర్భంగా సుమారు 1000 మంది భక్తులకు దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ జరిపారు. ఈ సందర్భంగా దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో కొత్వాల ను తహసిల్దార్ జి వివేక్ లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన ధర్మకర్త కాపర్తి వెంకటాచారి, దేవాలయం అధ్యక్షులు నాంపల్లి వేణుగోపాల చారి, మోత్కూరి రవి, ఇంద్ర చారి, ప్రభాకరాచారి, తహసిల్దార్ జి వివేక్, ఆర్ ఐ రవీందర్ రెడ్డి, రూరల్ ఎస్సై సురేష్ డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ స్వాతి, డాక్టర్ బుచ్చయ్య, బసవ పాత్ర తిరుపతి, మొగులూరు సీతారామ చారి, అక్కినపల్లి వెంకటేశ్వర్లు, పులివందుగ మధు, సుంకర తిరుమలాచారి, కే సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, పులి సత్యనారాయణ, మాలోత్ కోటి నాయక్, రవి నాయక్, రాఘవాచారి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# మిడ్వైఫ్ సుజాత, పాల్వంచ వైద్య సిబ్బందిని అభినందిన ఎమ్మెల్యే

**- పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది సేవలు భేష్**

**- వైద్య చరిత్రలో అరుదైన డెలివరీ చేసి**

**సర్కార్ వైద్యంపై నమ్మకం కలిగించాలి**

పాల్వంచ, మే 7 – ప్రభాతవార్త:

పేదవర్గాల ప్రభుత్వ వైద్యశాలల్లో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు వైద్య సిబ్బంది చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరు అభినందించి మరింతగా ప్రోచాహించాల్సిందేనని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో ఎదురు కళ్ళతో కవలలు ఉన్న పాల్వంచ మండలం రేపల్లెవాడ గ్రామానికి చెందిన జూపల్లి పల్లవి అనే గర్భిణీకి వైద్య చెరిత్రలోనే ఆరుదినదిగా నార్మల్ డెలివరీ చేసి అబ్బుర పర్చారు. వైద్య చరిత్రలోనే ఇది నార్మల్ డెలివరీగా రికార్డు నమోదు చేసుకుంది. పాల్వంచ ప్రభుత్వ వైద్యశాలలో చోటుచేసుకున్న ఈ అరుదైన డెలివరీపై బుధవారం స్థానిక శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు ఒక ప్రకటనలో హర్షం



వ్యక్తం చేశారు. డెలివరీ చేసిన మిడ్వైఫ్ సుజాత, ప్రసూతి వైద్యురాలు అనూష లక్ష్మి నీ, నిత్యం ఆసుపత్రిని పర్యవేక్షిస్తూ పేదలకు వైద్యం అందించడానికి, ఆసుపత్రి అభివృద్ధికి పాటుపడుతున్న డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రాంప్రసాద్, ఆర్ఎంవో డాక్టర్ సోమరాజుదొర లను ఆయన అభినందించారు. తన నియోజకవర్గ పరిధిలోని పాల్వంచ ప్రభుత్వ వైద్యశాలలో ఈ ఘటన చోటుచేసుకోవడం ఆనందంగా ఉందని, ప్రభుత్వ వైద్యంపై నమ్మకం లేని పరిస్థితిలో పాల్వంచలో జరిగిన అరుదైన డెలివరీ ప్రక్రియ సామాన్య, పేద వర్గాల చూపు ప్రభుత్వ ఆస్పత్రులవైపు మళ్లించేందుకు దోహదపడుతుందని కూనంనేని పేర్కొన్నారు.

# ప్రభుత్వ పథకాలు పేదలకు పారదర్శకంగా అందిస్తాం...

**- ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారే**



చంద్రుగొండ ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల రెండో జాబితా లో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు బుధవారం అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలంలోని మంగయ్య బంజర గ్రామంనికి వచ్చిన జారేకు ఘన స్వాగతం పలికారు డీజే సౌలతో పూల వర్షం కురిపిస్తూ క్యాన్సిలేస్తూ స్వాగతం పలికారు పేదలకు ఆవాసం కల్పించాలన్న సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించినారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈరోజు నుండి అశ్వరావుపేట నియోజకవర్గం లోని ఇందిరమ్మ ఇల్లు ఫైనల్ గా ఎంపిక చేసిన లబ్ధిదారులందరూ ఈరోజు నుండి తమ యొక్క ఇండ్లకు శంకుస్థాపనలు చేసుకొని పనులు ప్రారంభించు కోవాల్సిందిగా తెలియజేయడ మైనది అన్నారు ప్రజల అవసరాలను



గుర్తించి వాటి పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందన్నారు ఇందిరమ్మ ఇళ్లతోపాటు ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత పాటిస్తూ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి పెద్దపీట వేస్తామని తెలిపారు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను పాటిస్తూ ప్రజల హక్కుల కోసం తమ పోరాటం కొనసాగుతుందని ప్రతి లబ్ధిదారునికి న్యాయం జరిగేలా చూడటం తన ప్రాధాన్య లక్ష్యమని చెప్పారు. అదేవిధంగా ఈనెల 10వ తారీఖున డిప్యూటీ సీఎం చేతుల మీదుగా అర్హులైన కోడు సాగుదారుల కు ఇందిరా జల ప్రభ ద్వారా సోలార్ పంపుచెట్లను ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరినారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంధ్యారాణి ఎంపీడీవో అశోక్ కుమార్ హౌసింగ్ జేఈ జి రాము కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ నాయ సరే పల్లి శేఖర్ తుమ్మలపల్లి సురేష్ కేశవ అయిన నరసింహారావు మాజీ ఎంపీపీ గుగులోత్ బాబు నల్లమోతు రమణారావు ఉపతల ఏడుకొండలు బుర్ర సురేష్ ఫజల్ బక్తి కార్యకర్తలు, ఇందిరమ్మండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా వాసవీ అమ్మవారి జయంతి

పాల్వంచ టౌన్, మే 7 – ప్రభాతవార్త:



ఆర్యవైశ్యుల కొలదైవం అయిన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా బొల్లోరిగూడెంలోని శ్రీలలిత కామేశ్వరి ఆలయం నందు ఉన్న శ్రీ వాసవి మాత అమ్మవారి మూల విరాట్కు, సాయి చైతన్య వేద పండితులచే కుంకుమ పూజలు, వడి బియ్యం నింపుట, 108 వత్తుల హారతి, అష్టోత్తరం వంటి పూజలు చాలా భక్తిశ్రద్ధలతో ఆర్యవైశ్యులు అందరూ కలిసి నిర్వహించుకున్నారు. పూజలు అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు, అన్న ప్రసాదం తీసుకొని వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా పాల్వంచ ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు చలవాది ప్రకాష్ మాట్లాడుతూ... ఆర్యవైశ్యుల ఆత్మగౌరవం కాపాడటానికి ఆత్మార్పణం చేసుకోని పరమేశ్వరంలో ఐక్యమై వాసవి మాతగా ఆర్యవైశ్యుల్ని ఎప్పుడు కూడా ఆశీస్సులు అందిస్తూ ఉన్న తల్లి మా వాసవి కన్యకా పరమేశ్వరి మాత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ స్టేట్ నాయకురాలు పెండ్యాల రోజాలక్ష్మి, ఆర్యవైశ్య మహాసభ పాల్వంచ టౌన్ అధ్యక్షులు తాటికొండ సురేష్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళ సభ్యులు చలవాది రాజ్యలక్ష్మి, వాసవి క్లబ్ వనిత వాసవి క్లబ్ బాధ్యులు సంక సర్వేశ్, ధారా శంకర్, నాగమళ్ళ కోటి, ఆరంజ్ మెడికల్ శ్రీనివాస్, మాలె రాజేష్ ధారా నరసింహారావు, సంక రమ, దార మాధవి, దీప్తి,తాటికొండ స్వప్న, మోనిక, జూలూరి మణి, వంకధార ఇందిరా, గుబ్బ దుర్గా, నాగ, పాల్గొన్నారు.

# మండల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పి

లక్ష్మీదేవిపల్లి, మే 7 – ప్రభాతవార్త:



మండల పోలీసు స్టేషన్‌ను కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ బుధవారం రోజు ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలని ఎస్సై రమణ రెడ్డి నీ ఆదేశించారు. అలాగే స్టేషన్ పరిసరాలను పరిశీలించి సీజ్ చేసిన వాహనాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసులు విధి నిర్వహణలో ముందుండాలన్నారు. బ్లూ కోర్ట్ సిబ్బంది ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని మండలం మొత్తం తిరుగుతూ అసాంఘిక కార్యకలాలపై దృష్టి సాధించాలని ఆదేశించారు.అనంతరం మండలంలోని వేపలగడ్డ గ్రామంలో సైబర్ జాగృతి కార్యక్రమంలో పాల్గొని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సర్కిల్ సీఐ రాయల వెంకటేశ్వర్లు లక్ష్మీదేవిపల్లి ఎస్ఐ రమణారెడ్డి, ప్రొబిషనరీ ఎస్సై విజయసింహారెడ్డి.పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# నమ్మకాన్ని కోల్పోతున్న ప్రభుత్వ పాఠశాలలు

- ఉపాధ్యాయుల కొరత తీర్చకుండా బడుల్లో పిల్లలు చేరేనా
- పర్యవేక్షణా లోపంతో అస్తవ్యస్థంగా ఉపాధ్యాయుల పనితీరు
- నిత్యం సెలవులతో ప్రభుత్వ పాఠశాలలకు పంపడానికి తల్లి తండ్రుల అనాసక్తి
- ఉపాధ్యాయుల కొరతతో వందల మంది విద్యార్థులతో కళకళలాడిన పాఠశాలలు కనుమరుగయ్యే పరిస్థితి

పెనుబల్లి,మే, 07 ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థులు తల్లిదండ్రులకు నానాటికి నమ్మకం లేకుండా పోతుంది. ప్రభుత్వ పాఠశాలలో ప్రధానంగా తీర్చాల్సిన ప్రధాన సమస్యలను గుర్తించకుండా ప్రభుత్వాలు పైపై మెరుగులు దిద్దడంతో ఆ మెరుగుల వలన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరకపోగా ప్రభుత్వ పాఠశాల మనుగడే కష్టమయ్యే పరిస్థితికి వస్తున్నాయి.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరాలన్నా,వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలన్నా ప్రధానంగా ఉండాల్సిన ఉపాధ్యాయులు ఆ పాఠశాలలో ఉన్న తరగతులకు తగ్గట్టుగా ఉండటం లేదు. దీంతో ఉపాధ్యాయులు తమ పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలల బాట పడుతున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు సైతం నిబద్ధతగా పనిచేయకపోవడంతో విద్యార్థులు తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలకు పంపించేందుకు సుముఖత చూపడం లేదు. ప్రభుత్వ పాఠశాల యొక్క సమయాల్లో పని దినాల్లో ప్రైవేటు పాఠశాలలకు భిన్నంగా ఉండడంతో ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలను పంపించకపోవడానికి కూడా ఒక ప్రధాన కారణం.ప్రైవేటు పాఠశాలలు ఉదయం ఎనిమిది గంటలకి తమ పిల్లలను పాఠశాలలకు తీసుకెళ్లడం,సాయంత్రం ఐదు గంటలకు తిరిగి తమ ఇళ్లకు పంపించడం వలన తమ వ్యవసాయ పనులకు ఎటువంటి ఆటంకం లేకపోవడం కూడా ఒక కారణం. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల యొక్క విద్యా బోధనకు ప్రైవేటు పాఠశాల యొక్క విద్యాభదంలో చాలా తేడా ఉండటంతో విద్యార్థులు తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలన్న ఆలోచన కలగడం లేదు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలకు ఉన్నన్ని సెలవులు ప్రైవేటు పాఠశాలలకు లేకపోవడం వలన కూడా విద్యార్థులు తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం లేదు.ప్రభుత్వం ప్రకటించే సెలవులే కాకుండా ఉపాధ్యాయ బృందంలో ప్రతిరోజు ఏదో ఒక ఉపాధ్యాయుడు ఉపాధ్యాయురాలు సెలవులు పెట్టటంతో ఆ పాఠశాలపై విద్యార్థులపై ఉపాధ్యాయులకు పట్టు లేకుండా పోతుంది. దీనివలన ఒకప్పుడు వందల మంది విద్యార్థులతో కళకళలాడిన ప్రభుత్వ పాఠశాలలు నేడు పదులు సంఖ్యల్లో విద్యార్థుల తోటే సరి పెట్టుకోవాల్సి వస్తుంది.కొంతమంది ఉపాధ్యాయులు నిబద్ధతగా పనిచేసినా ఉపాధ్యాయ బృందంలోని మరి కొంతమంది ఉపాధ్యాయులు తమకు ఉన్న సెలవులను,తమకున్న హక్కులను ఉపయోగించుకుంటూ ప్రభుత్వ పాఠశాలలో విద్యపై నమ్మకాన్ని కోల్పోయేలా చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రధాన సమస్య ఉపాధ్యాయుల కోరుతను తీర్చకుండా




ప్రభుత్వాలు మన ఊరు మన బడి,అని ఒక ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల అని పేర్లు మార్చి పాఠశాలలను అభివృద్ధి చేసినంత మాత్రాన వాటి వలన పేద ప్రజలకు ఒరిగేది శూన్యం. దానికి తోడు ప్రభుత్వ పాఠశాలల ను పర్యవేక్షించే యంత్రాంగం పాఠశాలలను సందర్శించిన దాఖలాలు లేవు. దీంతో ఉపాధ్యాయులు సమయపాలన మరియు విద్యార్థులకు విద్యను చెప్పే విధానంలో అలసత్వం వహిస్తున్నారు. అంతేకాక పదవ తరగతి పూర్తి అయ్యే వరకు తమ పిల్లల్లోని ప్రతిభ కూడా పరీక్షలు లేకపోవడం కూడా ఒక సమస్యే.అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకం కూడా అనేక సమస్యలతో ప్రభుత్వం ఆశించిన స్థాయిలో పేద ప్రజలకు మేలు జరగడం లేదనేది నగ్న సత్యం.డ్వాక్రా మహిళలు నడుపుతున్న మధ్యాహ్న భోజన పథకంనకు ఇచ్చే బిల్లుల విషయంలో తీవ్ర జాప్యం వలన విద్యార్థులకు అందించే భోజనం విషయంలో మెనూను అమలు చేసే విషయం లో ఉపాధ్యాయులు కానీ విద్యార్థులు తల్లిదండ్రులు గాని ప్రశ్నించలేకపోతున్నారు. మధ్యాహ్న భోజన పథకం కొనసాగుతుంది.ఇలా క్షేత్రస్థాయిలో ఉన్న విద్యార్థులను శాతాన్ని పెంచేటటువంటి తీర్చాల్సినటువంటి అనేక సమస్యల మీద దృష్టి పెట్టకుండా వందల కోట్లు ఖర్చుపెట్టిన మౌలిక వసతులు కల్పించినా నానాటికి నమ్మకాన్ని కోల్పోతున్న ప్రభుత్వ పాఠశాలల పనితీరు. ఇకనైనా ప్రభుత్వ యంత్రాంగం మేలుకొని ప్రధాన సమస్య అయిన ఉపాధ్యాయుల కొరతను తీర్చకుండా, పాఠశాల మీద పర్యవేక్షణ లేకుండా, ప్రభుత్వ పాఠశాలకు సెలవులు తగ్గించకుండా, నాణ్యమైన విద్యను అందించకుండా,ఎన్ని వేల కోట్లు ఖర్చుపెట్టిన ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల నమోదు శాతం పెరిగే పరిస్థితి లేదు.ఒక గ్రామంలోని పరిస్థితులను పరిగణన లోకి తీసుకోని క్షేత్ర స్థాయిలో ఒక ఉన్నత స్థాయి అధికారుల బృందాన్ని గ్రామాలకు పంపితే వాస్తవ పరిస్థితులు, సమస్యలు బయటకు వస్తాయి. ఒక గ్రామంలో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి చదివే విద్యార్థులు వంద మంది ఉంటే వారిలో ఇరవై మంది విద్యార్థులు కూడా ప్రభుత్వ పాఠశాలకు వెళ్లడం లేదు అంటే అతిశయోక్తి లేదు. అలా అని ప్రైవేట్ పాఠశాలకు పంపించే కుటుంబాలు ధనిక కుటుంబాలు ఏమి కాదు అందరూ పేద కుటుంబాలే అయినప్పటికీ తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కూలీ చేసుకునే వారు సైతం ప్రైవేటు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపించేందుకు సిద్ధమవుతున్నారు.ప్రైవేట్ పాఠశాలలు వైపు చూసే తల్లితండ్రుల సంఖ్య నానాటికీ పెరుగుతుండడం తో ప్రైవేట్ పాఠశాల వారు ఫీజు లు విషయంలో అమాంతం పెంచేసి ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. దీంతో ప్రభుత్వం నుండి పేద ప్రజలకు అందే సంక్షేమ పథకాల సొమ్ము కాస్త తమ పిల్లల్ని చదివించుకునేందుకు ప్రైవేట్ పాఠశాలల ఫీజులు కట్టడానికి కూడా సరిపోవటం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ తీరు మారనంతకాలం ప్రభుత్వ పాఠశాలల తీరు మారే పరిస్థితే లేదు.

## మంచినీటి పైపులైన్ విస్తరణ పనులు ప్రారంభం

గూడూరు, మే 7, ప్రభాతవార్త

ఒకప్పుడు గూడూరు పట్టణానికి రక్షిత మంచినీటి సరఫరా కొరకు ప్రధాన వనరుగా ఉన్న బొమ్మాయికుంట పైపులైన్ పునరుద్ధరణ పనులకు బుధవారం శ్రీకారం చుట్టారు. ఈమేరకు తహసిల్దార్ చంద్రరాజేశ్వర్‌రావు, ఎంపిడిఓ వీరస్వామిలతో పాటు స్థానిక అధికార పార్టీనాయకులు కొబ్బరికాయలు కొట్టి ఈ పనులను లాంఛనంగా ప్రారంభించారు. మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా ప్రారంభించిన తర్వాత బొమ్మాయికుంట బావి పైపులైన్ (బావి నుండి ఓహెచ్ఎస్ఆర్ వరకు)వాడకం దాదాపు పదేళ్లుగా నిలిచిపోయింది. అప్పటి ప్రభుత్వ ఆదేశాలలో భాగంగా బావికి అమర్చిన విద్యుత్ మోటార్లు కూడా తొలిగించారు. నిరంతర నిర్వహణ లేని కారణంగా బొమ్మాయికుంట పైపులైన్ దెబ్బతిని పనికిరాకుండా తయారైపోయింది. పట్టణంలోని ఆవాస ప్రాంతాలకు రోజు విడిచి రోజు మంచినీరు అందిస్తున్న క్రమంలో దీనిని అధిగమించేందుకు బొమ్మాయికుంట బావి పైపులైన్ అవసరం గురించి స్థానిక అధికారపార్టీ నాయకులు కొమ్మాలునాయక్, శ్రీపాల్‌రెడ్డిలతో పాటు పలువురు ఎమ్మెల్యే ్య మురళీనాయక్ దృష్టికి తీసుకుపోగా నెల రోజుల క్రితం ఆయన స్వయంగా బావిని సందర్శించి పైపులైన్ అవసరాన్ని పరిశీలించారు. పైపులైన్ పునరుద్ధరణ ప్రాధాన్యతను గుర్తించిన ఎమ్మెల్యే వెంటనే పైపులైన్ పనులకు నిధులు మంజూరు చేస్తామని అక్కడికక్కడే ప్రకటించారు. ఆ తర్వాత ఇందు కొరకు రూ.14 లక్షలు కూడా తన సిడిపి నుండి కేటాయించగా పైపులైన్ నిర్మాణ పనులను బుధవారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రసిడెంట్ శ్రీపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు, యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లికొండ మధు, జిల్లా ఉపాధ్యక్షుడు చంటి స్వామి, రాసమల్ల యాకయ్య, ఎండి రసూల్, వీరస్వామి, మిషన్ భగీరథ డిఇ, ఎఇ, పంచాయతి కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.






## భూ సమస్యలకు తక్షణ పరిష్కార మార్గంగా భూ భారతి రెవిన్యూ సదస్సులు

- తాసిల్దార్ పొన్నం చందర్



బోనకల్, ప్రభాతవార్త:

మండల పరిధిలో గల రామాపురం రెవెన్యూ లో భూభారతి రెవెన్యూ సదస్సు ను టీం1 బోనకల్ రెవెన్యూ సిబ్బంది నిర్వహించడం జరిగింది ఈ సదస్సులో రామపురం రెవిన్యూ కు సంబంధించి 45 దరఖాస్తులు నమోదైనట్లు తాసిల్దార్ పొన్నం చందర్ తెలిపారు టీం 2 బోనకల్ మండల పరిధిలో జానకిపురం గ్రామపంచాయతీ నందు పెద్దబి రవల్లి రెవెన్యూ సదస్సు ను నిర్వహించడం జరిగింది ఈ సదస్సులో టీం 2 సంబంధించిన మధిర తాసిల్దార్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సదస్సులో పెద్ద బీరవల్లి రెవెనూకు సంబంధించి 42 భూ సమస్యల దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బందితోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ మద్వి విరాట్ పోతులూరి వీర బ్రహ్మంగారి ఆరాధన కార్యక్రమం



బోనకల్, ప్రభాతవార్త:

కాలజ్ఞాన గ్రహీత,విశ్వబ్రాహ్మణుల కులదైవం,శ్రీ మద్వి విరాట్ పోతులూరి బ్రహ్మం గోవిందమ్మ మాత వా రి ఆరాధన కార్యక్రమం మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ సంఘం కార్యాలయంలో తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వ కర్మ సంఘం రి 329/2021 ఆధ్వర్యంలో బుధవారం మండల అధ్యక్షుడు రావుట్ల వెంకటాచారి, జిల్లా గౌరవ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ చారి, జిల్లా కార్యదర్శి పంతంగి శ్రీనివాసరావు చారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. బ్రహ్మంగారి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ 1693 వ సంవత్సరంలో బ్రహ్మంగారి జీవ సమాధి అయ్యారని, నేటికీ 332 సంవత్సరాలు అయిన సందర్భంగా బ్రహ్మంగారిని ఆరాధించుకుంటూ నేడు ఆరాధన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ప్రస్తుత సమాజంలో అన్ని బ్రహ్మంగారు చెప్పినట్టే జరుగుతున్నాయని, బ్రహ్మంగారిని ఆరాధించడం వలన జీవితంలో సుఖశాంతులు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు చిట్టినోద్ సతీష్,నంచార్ల బ్రాహ్మం (చంటి ), వెల్ది రామాచారి, తాటికొండ వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన

**-పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం**
**-గిరిజన గ్రామంలో సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం**
**-అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం**
**-రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**





**చర్ల, మే 7 ( ప్రభాతవార్త ) :** పేద ప్రజలు గిరిజనుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన తెలంగాణ,చత్తీస్ ఘడ్ రాష్ట్రాల సరిహద్దు మండలాల్లో సుడిగాలి పర్యటన చేసిన మంత్రి పొంగులేటి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు.మొదట వెంకటాపురం మండల పర్యటన ముగించుకొని మండల సరిహద్దు గ్రామమైన సుబ్బంపేట చేరుకొని ఇటీవల నూతనంగా నిర్మించిన పంచాయితీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు.అనంతరం అదే గ్రామంలో పేద గిరిజనుడు,సన్న బియ్యం లబ్ధిదారుడైన వాసం ముసలయ్య ఇంటి వద్ద ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,జిల్లా అధికారులు, మండల అధికారులతో కలిసి సన్న బియ్యం భోజనం చేశారు. అనంతరం ఆ కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.అలాగే గ్రామంలోని సమస్యలను గ్రామస్తుల ద్వారా అడిగి తెలుసుకుని సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను ఆదేశించారు.అనంతరం మాజీ జెడ్పిటిసి ఇర్పా శాంత ఇటీవల అనారోగ్యానికి గురైన విషయాన్ని తెలుసుకొని కొయ్యూరు గ్రామంలోని ఆమె ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.అనంతరం ఇటీవల మండల కేంద్రంలోని లక్ష్మీ కాలనీ గ్రామం వద్ద కోటి 16 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించారు. తేగడ గ్రామపంచాయతీ పరిధిలో ఇటీవల మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని తెలిపారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందజేయాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భద్రాచలం నియోజకవర్గ వ్యాప్తంగా జరిపిన పర్యటనలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడమే కాక, పలు దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం లభించిందని తెలిపారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడంతో ఎంతో ఉత్కంఠ వాతావరణంలో జరిగిన మంత్రి పర్యటనకు చర్ల సీఐ రాజు వర్మ ఆధ్వర్యంలో ఎస్సైలు ఆర్ నర్సిరెడ్డి, పి కేశవ్, పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, గ్రంథాలయాల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి వేల్పుల అర్జున్ తహసిల్దార్ ఎం శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి వలీ హజరత్,లైబ్రేరియన్ వంశీ తాలిపేరు డి ఈ ఈ తిరుపతి, ఆర్డబ్ల్యూఎస్ డీఈ ఏసుబాబు, ఏఈ రాము, వ్యవసాయ శాఖ అధికారి లావణ్య, ఏఈఓ లు ఆఫ్రిద్, కీర్తి రామకృష్ణ, పలువురు మండల అధికారులు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్పా శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ లు పరుచూరి రవికుమార్, శ్రీనివాసరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ,పొట్రు బ్రహ్మానంద రెడ్డి,చీమకుర్తి వీరభద్రం, బండారు రామకృష్ణ జవ్వాది రవి అలవాల బాలు పోలిన లంక రాజు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, నాయకులు ఇందుల రమేష్, విజయ్ నాయుడు, ఇందుల బుచ్చిబాబు, పటేల్ వెంకటేశ్వర్లు,మడకం పద్మజ కట్ట అమ్మాజీ, బోళ్ల వినోద్,ఆలం ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో అవినీతి దందాలపై ఉక్కు పాదం...

**- అవినీతి,అక్రమార్కులపై ధైర్యంగా సమాచారం ఇవ్వండి**
**- ఎంతటి వారైనా ఉపేక్షించే సమస్యే లేదు**
**- మోసగాళ్ల సమాచారాన్ని సింగరేణి విజిలెన్స్, ఏసీబీ కి అందించండి**
**- సమాచారం ఇచ్చిన వారికి పూర్తి రక్షణ, వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం**
**- ఆధారాలతో అక్రమార్కులను పట్టించిన వారికి రూ.10 వేల పారితోషకం**
**- సింగరేణి ఉద్యోగులకు యాజమాన్యం పిలుపు**

**కొత్తగూడెం, మే 7 – ప్రభాతవార్త:** శ్రమకు మారుపేరుగా నిలుస్తూ, దేశానికి వెలుగులు అందిస్తున్న సింగరేణి సంస్థలో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న కొన్ని అరాచక శక్తులను ఇప్పటికే ఏరివేయడం జరిగిందని, ఇంకా ఇటువంటి అవినీతి దందాలు నడిపే వారికి సంబంధించిన, వెనక ఉండి నడిపిస్తున్న వారి సమాచారం తెలియజేస్తే వారిని కూడా ఉక్కుపాదంతో అణిచివేస్తామని సింగరేణి యాజమాన్యం బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించింది. మెడికల్ బోర్డు ప్రక్రియ లో అన్ ఫిట్ చేయిస్తామని, బదిలీలు జరిపిస్తామని, కొత్తగా ఉద్యోగాలకు ఎంపికైన వారిని వైద్య పరీక్షల్లో ఫిట్ చేయిస్తామని, డిప్యూటేషన్లు, ఇంటర్నల్, ఎక్స్ టర్నల్ పరీక్షల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సింగరేణి ఉద్యోగి మంగళవారం అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్టు చేసిన నేపథ్యంలో సంస్థ ఈ ప్రకటన జారీ చేసింది.

అమాయకులైన కార్మికులను వంచిస్తున్న ఎవరినైనా సరే సంస్థ ఉపేక్షించబోదని, కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది. అవినీతి చర్యలకు పాల్పడే వారిని, వారికి వెనుక ఉండి సహకారం అందించే వారిని సైతం వదిలిపెట్టే ప్రసక్తే లేదని యాజమాన్యం హెచ్చరించింది. అవినీతికి బలైన బాధితులు, లేదా దీనిపై సమాచారం ఉన్న ఏ ఇతర కార్మికులైన మరియు ఇతరులైన సరే సింగరేణి విజిలెన్స్ శాఖకు తెలియజేయవచ్చని, ఫిర్యాదుదారుల పేర్లను గోప్యంగా ఉంచడమే కాక వారికి సంస్థ పూర్తి రక్షణ కల్పిస్తుందని యాజమాన్యం పేర్కొంది. అలాగే సింగరేణి సంస్థ లో వివిధ పనులు చేయిస్తామని పేరుతో మోసాలకు పాల్పడుతున్న వారి వివరాలు, ఆధారాలు ఇచ్చిన వారికి రూ.10 వేల పారితోషకం కూడా ఇవ్వనున్నట్లు పునరుద్ఘాటించింది. అదే సమయంలో సింగరేణి కార్మికులు తప్పుడు వ్యక్తుల సోపతి పట్టి వక్రమార్గాల్లో పయనించి ఉద్యోగ జీవితాన్ని పాడుచేసుకోవద్దని, ప్రలోభ పెట్టే వారిని దగ్గరకు రానియొద్దని హితవు పలికింది. ఏరియాల్లో, గనుల్లో, డిపార్ట్ మెంట్ ల్లో సింగరేణి ఉద్యోగులు లేదా అధికారులు, లేక బయట వ్యక్తులు ఎవరైనా సరే లంచాలు ఆశిస్తున్నట్లయితే వారి వివరాలను విజిలెన్స్ శాఖకు మరియు ఏసీబీకి అందించి పట్టించాలని యాజమాన్యం సూచించింది.

అవినీతిని, అక్రమాలను కూకటివేళ్లతో పెకిలించడానికి, సదరు వ్యక్తులను కటకటాల వెనక్కి నెట్టడానికి సింగరేణి యాజమాన్యం సంసిద్ధంగా ఉందని, సంస్థ పట్ల బాధ్యత గల కార్మికులు ఇందుకు సహకరించాలని, సమాచారం అందించాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. అవినీతి అక్రమాలకు పాల్పడే వ్యక్తులు ఎవరైనా సరే, ఏ హోదాలో ఉన్న వదిలిపెట్టేది లేదని యాజమాన్యం స్పష్టం చేసింది.

గతంలోనూ సింగరేణిలో అక్రమాలకు పాల్పడిన పలువురు ఉద్యోగులపై విచారణ జరిపి డిస్మిస్ చేసిన విషయాన్ని గుర్తుచేసింది. చట్టప్రకారం పలువురిపై చర్యలు కూడా తీసుకున్నట్లు వెల్లడించింది. ఇకముందు కూడా పారదర్శక సింగరేణి కోసం అక్రమార్కులపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేసింది. సింగరేణి సంస్థను అవినీతి రహిత కంపెనీగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు సహకరించాలని యాజమాన్యం విజ్ఞప్తి చేసింది. కొత్తగూడెం విజిలెన్స్ శాఖ వారి ఫోన్ నెంబర్ 94911 44104 కు గాని విజిలెన్స్ శాఖ మెయిల్ ఐడీకి సమాచారం ఇవ్వాలని సూచించింది.

# ఇకనైనా మేలుకోండి...!

**మార్వాడి వ్యాపారుల దెబ్బ...!**
**లోకల్ వ్యాపారాలు దివాలా...!**
**ఒరిజినల్‌కి డూప్లికేట్‌కి తేడా తెలియకుండా వస్తువులు అమ్మకాలు...!**
**ఏమి పట్టనట్టుగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు**




**వైరారూరల్,మే07,ప్రభాతవార్త:** వైరా మండల పరిధిలో లోకల్ వ్యాపారస్థులపై మార్వాడి వ్యాపారస్థులు దండయాత్ర ఏ ఊరు చూసినా ఏ పల్లె ఊసినా ప్రతి వ్యాపారంలోనూ మార్వాడిలు ప్రవేశించారు. పానిపూరి, జిలేబి, ఐస్ క్రీమ్స్ దగ్గర నుంచి మొదలుపెట్టి అంచలంచెలుగా ఎదిగి ఎలక్ట్రికల్ ప్లేవుడ్, బట్టల షాపులు, మిక్చర్ బండ్లు, ఐరన్ మొదలగు 70 శాతం వ్యాపారాలు స్థాపించారు. స్థానిక వ్యాపారస్థులకు సవాల్ చేస్తూ ధీటుగా ఒరిజినల్‌కి డూప్లికేట్ తేడా తెలియకుండా అతి తక్కువ ధరలకు ప్రజలకు విక్రయిస్తున్నారు. మార్వాడి షాపుల కంటే మన వ్యాపారస్థుల షాపులకి గిరాకి ఎక్కువుంటే వారు తట్టుకోలేదు. పట్టణాల్లో పల్లెల్లో మెల్లగా మార్వాడీలు పాతుకుపోతున్నారు. ఒరిజినల్ కంపెనీది అని చెప్పి అతి తక్కువ ధరలకు విక్రయించడంతో స్థానికులు క్యూ కడుతున్నారు. లోకల్ వ్యాపారస్థుల దగ్గర అదే ఒరిజినల్ కంపెనీది ఎకునకవ రేటు ఉంటుంది. ఏది ఒరిజినల్ ఏది డూప్లికేటో తెలియని పరిస్థితిలో స్థానికులు అయోమయం అవుతున్నారు. మార్వాడీఉ షాపులు రోజురోజుకి స్థాపించుకుంటూ వెళ్లడం వలన లోకల్ గుమస్తా గిరి కూడా తగ్గిపోతుంది. లోకల్ వ్యాపారస్థులు ఇప్పటికైనా కళ్ళు తెలరకపోతే ఇక అంతే సంగతి. రాజస్థానీయులు షాపులు ఇలా విస్తరించుకుంటూ పోతుంటే చివరి మన లోకల్ వ్యాపారస్థులు దివాలా తీసి వారిపై ఆధారపడాల్సి వస్తుంది. అన్ని కల్తీ వస్తువులు తయారు చేసి మన ప్రాణాలతో చెలగాటాలు ఆడతారు. వారు ఎటువంటి బిల్లులు లేకఉండా అతి తక్కువ ధరలకు విక్రయించడం వెనుక ఆంతర్యం ఏమిటో ఎవరికి అర్థం కాని పరిస్థితిలో స్థానిక వ్యాపారస్థులు కొట్టుమిట్టాడుతున్నారు. ప్రధాన కూడలిలో రెడిమేడ్, ఎలక్ట్రికల్ షాప్‌లు, ఫ్యాన్సీ, కలర్స్ షాప్, వుడ్ వర్స్, బేకరీ, గిఫ్ట్ షాప్స్, స్వీటు షాప్స్, పేపర్ ప్లేట్లు, గ్లాస్‌లు ఇలా రకరకాల దుకాణాలు పెట్టి రెండు చేతులు సంపాదిస్తున్నారు. లోకల్ వ్యాపారస్థులు నిద్రపోతుండగా రాజస్థానీయులు మాత్రం తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించారు.



అన్ని వ్యాపారాల్లో పాతుకుపోయిన మన వ్యాపార స్థులను దెబ్బతీస్తున్నారు. నాసిరకం వస్తువులను అతి తక్కువ ధరలకు ఇస్తున్నారు. కంపెనీ ఐటమ్స్ అని చెప్పి స్థానికులు మోసం చేసూనత వ్యాపారాలు చేస్తున్నారు. రాజస్థానీయులు మేస్త్రులకు ఒక రూపాయి కమీషన్ ఎక్కువ ఇస్తుండటంతో వాళ్లు కూడా రాజస్థానీల్ దగ్గరే కొనండి, ఐటమ్స్ బాగుంటాయని చెబుతున్నారు. ఒక రూపాయి కమీషన్ కోసం వస్తువులు ఎలా ఉన్నా కాని అక్కడే కొనండి ఒటూ చెప్తారు. ఇప్పటికైనా లోకల్ వ్యాపారస్థులు మేలుకొని సంబంధిత అధికారులు తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు వాపోతున్నారు.

# పర్ణశాల రామయ్య హుండీ ఆదాయం రూ.19,20,061లు



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు అనుబంధ ఆలయమైన పర్ణశాలలోని సీతారాముల దేవాలయంలో హుండీల ద్వారా సమకూరిన ఆదాయాన్ని బుధవారం దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి పర్యవేక్షణలో లెక్కించారు. ఈ సందర్భంగా రమాదేవి ఆదాయ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ... శ్రీస్వామి వారి ఆదాయం రూ.19,20,061లు వచ్చాయని, అదేవిధంగా రెండు మలేషియన్ రింగిట్స్ సమకూరాయన్నారు. హుండీ లెక్కింపును చివరి సారిగా జూన్ 13,2024న లెక్కించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో భవాని రామకృష్ణ, పర్యవేక్షకుడు కత్తి శ్రీనివాస్, ఆలయ ఇంచార్జ్ అనిల్‌కుమార్, స్వచ్ఛంద సేవకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆదర్శవంతంగా రఘునాథపాలెం మండలం తీర్చిదిద్దుతాం

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు
- మంచి రోడ్లు ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యం
- కుటుంబంలో ఒకరు బాగా చదువుకుంటే పేదరికం దూరం
- లాభసాటి పంటలు ఆయిల్ పామ్ సాగు చేసి రైతులు బాగుపడాలి
- రఘునాథపాలెం మండలంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం కార్పొరేషన్ మే 07 ప్రభాతవార్త :**

ఆదర్శవంతంగా రఘునాథ పాలెం మండలం తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రఘునాథపాలెం మండల కేంద్రంలో పర్యటించి 30 లక్షలతో చేపట్టిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ భవనం మౌలిక సదుపాయ, కాంపౌండ్ గోడ నిర్మాణ పనులకు, ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి. ఎస్. నిధులు రెండు కోట్ల 33 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, సి.ఆర్.ఆర్. నిధులు ఒక కోటి రూపాయల అంచనా వ్యయంతో రఘునాథపాలెం రైస్ మిల్ నుండి ఖమ్మం ఇల్లందు రోడ్డు వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, సి.ఆర్.ఆర్. (ఎస్.సి.పి.) నిధులు ఒక కోటి 10 లక్షలతో ఎస్సీ కాలనీలో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, రోడ్లపై నీరు రాకుండా చూసుకోవడం, రోడ్లపై ఆక్రమణలు జరగకుండా చూడాలని అన్నారు. ప్రజలు ఒప్పుకుంటే మెయిన్ రోడ్ విస్తరణకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మంచి రోడ్లు ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని, నాగపూర్ నుంచి అమరావతికు జాతీయ రహదారి వస్తుందని, భూములు కోల్పోయే రైతులకు ముందు 15 లక్షలు ఎకరానికి ఇస్తామని చెబితే, తాను కొట్లాడి 35 లక్షలు ఇప్పించానని మంత్రి అన్నారు. ఖమ్మం నగరానికి చుట్టు రింగ్ రోడ్డు వస్తుందని అన్నారు. భూములు కోల్పోయిన రైతులకు దేశంలో ఎక్కడా ఎకరానికి 35 లక్షలు ఇచ్చిన దాఖలాలు లేవని, కేంద్ర ప్రభుత్వంతో తాను కొట్లాడి ఇప్పించానని, ఇదే జాతీయ రహదారికి ఆంధ్రప్రదేశ్ లో భూసేకరణ పరిహారం క్రింద 13 లక్షలు మాత్రమే వచ్చాయని తెలిపారు. రఘునాథపాలెం లోనే 200 కోట్లతో



యంగ్ ఇండియా సమీకృత గురుకులం, వైద్య కళాశాల నిర్మిస్తున్నామని అన్నారు. విద్యతోపాటు క్రీడలను కూడా ప్రోత్సహిస్తూ యంగ్ ఇండియా విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రఘునాథ పాలెంలో స్టేడియం, ప్రపంచంలో 130 దేశాలలో విద్యాసంస్థలు నడిపే స్వామి నారాయణ సంస్థను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నామని, దీని ద్వారా గిరిజనులకు ఉచితంగా విద్య అందుతుందని అన్నారు. కుటుంబంలో ఒకరు బాగా చదువుకుంటే పేదరికం దూరం అవుతుందని అన్నారు. మండలంలోని 36 చెరువులకు సమృద్ధిగా జూలై వరకు నీరు విడుదల అవుతుందని, అవసరమైన పైప్ లైన్ పనులు పూర్తి చేయాలని అన్నారు. నీటి సమస్య ఇకపై ఉండదని రైతులు లాభసాటి పంటల ఆయిల్ పామ్ సాగు చేయాలని, అంతర్ పంటలు సాగు ద్వారా ఆదాయం లభిస్తుందని, ప్రతి ఎకరానికి 51 వేల రూపాయల వరకు సబ్సిడీ కల్పించి డ్రిప్ సౌకర్యం మొక్కలు అందిస్తామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, పేదలకు సన్న బియ్యం, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, 2 లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు క్వింటాల్ 500 రూపాయల బోనస్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. బుగ్గ వాగు దగ్గర కాలువ పనులు ఆలస్యం అవుతున్నాయని లిఫ్ట్ పనులు చేపట్టామని, త్వరలో కాలువ పనులు కూడా పూర్తి చేస్తామని అన్నారు. వర్షాలు ఉన్నప్పుడు గ్రావిటీ ద్వారా, లేని పక్షంలో లిఫ్ట్ ద్వారా ప్రజలకు తప్పనిసరిగా నీరు అందిస్తామని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే పథకాలను వినియోగించుకుంటూ సమాజంలో మనం నిలబడాలని, ప్రతిదానికి ప్రభుత్వం సహాయం చేయాలంటే కుదరదని, మనం కట్టే పన్నులు మాత్రమే మనకు వస్తున్నాయని మంత్రి తెలిపారు. అనంతరం మత్స్యకార మహిళా సహకార సంఘం సభ్యులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేసారు. అంతకుముందు మంత్రి, వైద్య కళాశాల నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించి శంకుస్థాపన పనుల ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. బాలాపేటబల్లెపల్లి వద్ద జరుగుతున్న కాల్వ పనులను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.

# భూ తగాదాలో నిందుతులకు జీవిత కాలం జైలు శిక్ష

**ఖమ్మం లీగల్ ప్రభాతవార్త, మే 05:**

తిరుమలాయిపాలేం మండలం మేకల తండా కు చెందిన1, బోడ రవి(34) కి 2,ఇస్లావత్ కిషన్ (32) , 3,ఇస్లావత్ సేవా( 42) పోలం పంచాయితి కేసులో జీవిత కాలం శిక్ష విధిస్తూ ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయాధికారి జి. రాజగోపాల్ బుధవారం తీర్పు చెప్పారు. ఇస్లావత్ శిల్పా కథనం ప్రకారం అన్నదమ్ములు మధ్య పోలం పంచాయతీ 40 సంవత్సరం నుండి గొడవలు జరగతున్నాయి. 2372023న బోడ రవి అనేనతడు భూమి ని సాగుచేస్తుండగా అన్నదమ్ముల పిల్లలు వచ్చి అడ్డు కోగా వారిని తీవ్రంగా కొట్ట గా వారందరిని ప్రభుత్వ హస్పెటల్ కు తీసుకొని పోగా వారు 2972023 చికిత్స పొందుతూ భధ్రు మరణించినాడని, తిరుమలాయిపాలేం పోలీసులు కు పిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి నిందితులను మొత్తం 10 మందిని అరెస్టు చేసి కేసు ను విచారించి కోర్టులోచార్జెషీట్ దాఖలు చేశారు. కేసును విచారించిన న్యాయాధికారి ఏ1, ఏ2,ఏ3 పైనా నేరం రుజువు కావడంతో వారికి జీవిత కాలం శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.మిగితా నిందుతల ఏ 4, నుండి ఏ10 లకు జరిమాన రూ. పది వేల రూపాయలు విధిస్తూ తీర్పు చెప్పారు ప్రాసిక్యూషన్ తరపున ప్రాసిక్యూటర్ ఏ. శంకర్ వాదించారు. సి ఐ, ఎస్. ఐ. కోర్టు లైజన్, కోర్టు కానిస్టేబుల్, హోమ్ గార్డ్ యూసఫ్ లు సహకరించారు.

# సత్యనారాయణ మృతి పార్టీకి తీరని లోటు..

- నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

గంగారం మాజీ సర్పంచ్,సత్తుపల్లి నియోజకవర్గం జిల్లా కాంగ్రెస్ నాయకులు రాచమల్ల సత్యనారాయణ మృతి పార్టీకి తీరని లోటు అని నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నగర కాంగ్రెస్ తరపున సంతాపం ప్రకటించి



వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా జావేద్ మాట్లాడుతూ...పార్టీ అభివృద్ధికి వారు చేసిన సేవలు ఎన్నటికీ మరిచిపోలేమని అన్నారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.




# తలసేమియా పిల్లలకు అండగా ఉందాం..

- డీఎంహెచ్‌వో కళావతిబాయి
- ఏసీపీ నర్సయ్య

**ఖమ్మం మే7, ప్రభాతవార్త:**



తలసేమియాతో బాధపడుతున్న పిల్లలకు తల్లిదండ్రులతోపాటు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు అండగా ఉంటాయి, ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలకు ఏదో అయిందని బాధపడొద్దు.. ఎలాంటి సహకారం కావాలన్నా ప్రభుత్వం తరుపున అందిస్తాం అని డీఎంహెచ్ఓ కళావతిబాయి అన్నారు. బుధవారం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ తలసేమియా దినోత్సవం ఖమ్మంలోని ఐఎంఏ హాలులో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీఎంహెచ్ఓ మాట్లాడుతూ తాను చదువుకునే రోజుల్లో తలసేమియా గురించి అప్పుడప్పుడు వినేవాళ్లమని, ఇప్పుడు ఈ తలసేమియాతో బాధపడే పిల్లలు ఎక్కువమంది ఉన్నారని పేర్కొన్నారు. సంకల్ప స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు అనితను డీఎంహెచ్‌వో అభినందించారు. ఏఆర్ ఏసీపీ ఎన్.నర్సయ్య మాట్లాడుతూ తలసేమియా చిన్నారులకు సేవ చేసే కార్యక్రమంలో తమను భాగస్వామ్యం చేస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. ఖమ్మం జిల్లాలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ తలసేమియా చిన్నారులకు అందిస్తున్న సేవలు ఎనలేనివన్నారు. ఒలీవ్ క్రిప్టో సిస్టమ్స్ సీఈవో జి.భారవి మాట్లాడుతూ తలసేమియా చిన్నారులకు అండగా ఉండేందుకు తాను ఖమ్మం వచ్చినట్లు తెలిపారు. జేఈఈ మెయిన్స్‌లో ఎస్టీ కెటగిరిలో ఆల్ఇండియా 21వ ర్యాంక్ సాధించిన తలసేమియా చిన్నారి అర్జున్‌ను, పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన చిన్నారులను ఘనంగా సత్కరించారు. సంస్థ బాధ్యురాలు ప్రొద్దుటూరి అనిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తలసేమియా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వెంటరమణ, వైద్యులు డి.నారాయణమూర్తి, జంగాల సునీల్ కుమార్, కొల్లి అనుదీప్, సాయిబార్గవ్, జాబిశెట్టి రేణుక, లక్ష్మీదీప, వికాస తరంగణి పోలా శ్రీనివాస్, పులిపాటి ప్రసాద్, సంస్థ బాధ్యులు పావని, కస్తూరి, పి.రవిచంద్ర, పి.ఉదయ్‌భాస్కర్, పి.వంశీకిరిటీ, పి.ప్రియా, ఎన్.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# అంతర్గతరోడ్ల నిర్మాణ పనులు నాణ్యతతో జరగాలి

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, మే 07 :**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలో అంతర్గతరోడ్ల నిర్మాణ పనులు నాణ్యతతో జరగాలని ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా పీవీకాలనీలో నూతనంగా రూ.2.33కోట్లతో నిర్మిస్తున్న అంతర్గతరోడ్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ యాజమాన్యం సింగరేణి ఉద్యోగుల సౌకర్య, రవాణా సౌలభ్యం కోసం అంతర్గతరోడ్ల పనులకు పెద్దఎత్తున నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ పనులను ఏరియా అధికారులు పర్యవేక్షించాలని, ఎక్కడ కూడ నాణ్యత విషయంలో రాజీపడవద్దన్నారు. ప్రతి రోడ్డు నిర్మాణం నాణ్యతతో జరగాలని అన్నారు. అనంతరం ఏరియా సింగరేణి హైస్కూల్‌ను సందర్శించి పరిశీలించారు. వచ్చే నెలలో స్కూల్ ప్రారంభం అయ్యేలోపు విద్యార్థులకు అన్ని విధాలగా ఆహ్లాదకరమైన వాతావరణం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముందుగా స్కూల్ ఆవరణంలో నేలకొరిగిన చెట్లను తీసివేయాలని, సివిల్‌చ ఎలక్ట్రికల్ వర్క్స్ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏస్వోటూ జీఎం డి. శ్యాంసుదర్, ఏజీఎం(సివిల్) డి. వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీర్ ఆర్. శ్రీనివాస్, డీజీఎం(పర్సనల్) ఎస్. రమేష్, సెక్యూరిటీ ఆఫీసర్ కె. శ్రీనివాస్, డీవై ఎస్ఈ డీవీఎస్ఎన్ ప్రవీణ్, ఏరియా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వి.కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి కలను నిజం చేస్తున్నాం

**- అర్హులందరికి ఇల్లు, ఎవరు ఆందోళన చెంద వద్దు**

**- గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**పినపాక ప్రభాతవార్త, మే 07:**



రాష్ట్రంలోని పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి అన్నారు.మండలంలో బుధవారం పర్యటించిన అయన గొట్టెల గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తో కలిసి ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేశారు.అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లు చొప్పున నిర్మిస్తామని స్పష్టం చేశారు.గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కడుతూనే ప్రజలకు సంక్షేమలు అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పాలన చూసి ఓర్వలేకే తమపై విమర్శలు చేస్తున్నారని మంత్రి పొంగులేటి ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లుగా పేదలకు ఇళ్లు లేక ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోలి విడతలో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామన్నారు.రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఉన్నా,సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.ప్రస్తుతం లబ్దిదారుల జాబితాలో పేర్లు లేని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ అని, మలివిడతలో అధికారులు లబ్ధిదారులను గుర్తించి ఎంపిక చేస్తారని తెలిపారు. ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో బిల్లులు జమ చేస్తామని తెలిపారు. అర్హులు కానివారిని అధికారులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎంపిక చేయరాదని సూచించారు. ఎవరైనా అర్హుల జాబితాలో తప్పులు చేస్తే దానికి బాధ్యత వహించేది సంబంధిత అధికారి మాత్రమే అని మంత్రి హెచ్చరించారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవారికి పార్టీలతో సంబంధం లేకుండా పారదర్శకంగా ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని అన్నారు.ప్రజలకు మంచి చేస్తే కూడా ఓర్వలేక ప్రతిపక్షా నేతలు విమర్శిస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, తుళ్లూరు బ్రహ్మయ్య, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు కోర్సా ఆనంద్,స్పెషల్ ఆఫీసర్ ఏడిఏ తాతారావు,డిఎల్పిఓ సుధీర్ కుమార్, తాసిల్దార్ అద్దంకి నరేష్,ఎంపీడీవో సునీల్ కుమార్, ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఏపీఓ వీరభద్రస్వామి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతిథులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి బ్లాస్టింగ్‌లతో ఇండ్లు దెబ్బతింటున్నాయి

**- ప్రజలు దుమ్మూధూళితో అనారోగ్యం పాలవుతున్నారు**

**- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి రాజుపేట, పీకే**

**-ఇంక్లైన్ ఏరియా, విఠల్‌రావునగర్ గ్రామాల ప్రజలు వినతి**

**మణుగూరు, ప్రభాతవార్త, మే07 :**



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎంఎన్‌జీ ఓసీలో జరిగే బ్లాస్టింగ్‌ల వలన తమ గ్రామాల్లో ఇండ్లు పూర్తిగా దెబ్బ తింటున్నాయని, ఇప్పటికే బ్లాస్టింగ్ వలన వచ్చే దుమ్మూధూళితో అనేక మంది అనారోగ్యం పాలవుతున్నారని, మంచినీరు కూడా కాలుష్యమవుతుందని, ప్రతిరోజు ఏదోఒక సమస్యతో ప్రజలు ఆస్పత్రి పాలవుతున్నారని, తమ సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని కోరుతూ మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని రాజుపేట, పీకే-1ఇంక్లైన్ ఏరియా, విఠల్‌రావునగర్ గ్రామాల ప్రజలు బుధవారం మణుగూరు ఏరియా ఇల్లందు గెస్ట్‌హౌజ్ నందు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాపరెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రతిరోజు సింగరేణి బ్లాస్టింగ్‌ల వలన అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని, మణుగూరుఓసీ విస్తరణ కోసం భూములు ఇచ్చే రైతుల ఇండ్లు కూడా ఉన్నాయని, తమ గ్రామాలకు దగ్గరగా బ్లాస్టింగ్ జరుగుతుందని, సింగరేణి ఎఫెక్ట్ వలన ఎంతో ఇబ్బంది పడుతున్నామని, తమ గ్రామాలను పరిశీలించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, అన్నిరకాలుగా ఆదుకోవాలని వారు మంత్రి పొంగులేటిని కోరారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, సీపీఐ కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి, సరెడ్డి పుల్లారెడ్డి, ఆయా గ్రామాల ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జయహో భారత్ ర్యాలీ

**మణుగూరు, ప్రభాతవార్త, మే 07 :**




మణుగూరు పట్టణంలో మండల , పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పాకిస్తాన్‌పై జరుగుతున్న యుద్ధంలో ఆపరేషన్ సింధూర్ విజయాన్ని కాంక్షిస్తూ భారత్ ఆర్మీకి మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. తొలుత పార్టీ కార్యాలయం నుంచి అంబేద్కర్ వరకు ర్యాలీ నిర్వహించారు. జయహో భారత్, జయ జయహో భారత్ వర్ధిల్లాలి, సింధూర్ ఆపరేషన్‌లో ఇండియన్ ఆర్మీ విజయవంతం కావాలని అంటూ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్లు కుర్రి నాగేశ్వరరావు, కుంట లక్ష్మణ్, నూకారపు రమేష్, బోశెట్టి రవి, గుర్రం సృజన్, బర్ల సురేష్, రాజ్‌కుమార్, రామకోటి తదితరులు పాల్గొన్నారు.




# మణుగూరు ఏరియాలో పర్యటించిన సీఎంవో డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్



**మణుగూరు, ప్రభాతవార్త, మే 07 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో బుధవారం సింగరేణి సంస్థ సీఎంవో డాక్టర్ ఆర్. రాజ్ కిరణ్‌కుమార్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఏరియా అస్పత్రిని సందర్శించి పరిశీలించారు. అనంతరం నూతనంగా రూ. 16.75లక్షల వ్యయంతో నిర్మించిన డీవైసీఎంవో, డాక్టర్స్, ఆఫీస్ రూమ్స్‌ను ప్రారంభించారు. తొలుత అస్పత్రిలో సమస్యలను తెలసుకుని రోగులకు అవసరమైన వైద్యసేవలు అందజేయాలని డాక్టర్లకు, సిబ్బందికి సూచించారు. అనంతరం ఏరియా అస్పత్రిలో సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏరియా గుర్తింపు కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీమైసీఎంవో డాక్టర్ మేరి కుమార్, ఏస్వోటూ జీఎం డి. శ్యాంసుదర్, ఏజీఎం(సివిల్) డి. వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీర్ ఆర్. శ్రీనివాస్, డీజీఎం(పర్సనల్) ఎస్. రమేష్, డాక్టర్ శేషగిరిరావు, సెక్యూరిటీ ఆఫీసర్ కె. శ్రీనివాస్, డీజీఎం(ఈఅండ్ఎం) మధుసూదన్, ఎస్పా విజయ్‌పాల్, ఏరియా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వి. కృష్ణంరాజు, ఎం. రాంనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సీఎంవో డాక్టర్ కిరణ్‌రాజ్‌కుమార్‌కు సన్మానం



**మణుగూరు, ప్రభాతవార్త, మే 07 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో బుధవారం సింగరేణి సంస్థ సీఎంవో డాక్టర్ ఆర్. రాజ్ కిరణ్‌కుమార్‌ను ఏరియా జీఎం దుర్గం రామచందర్ ఆధ్వర్యంలో ఏరియా అధికారులు ఘనంగా సన్మానించారు. ఆయన సింగరేణి సంస్థ సీఎంవో బాధ్యతలు చేపట్టిన తర్వాత మణుగూరు ఏరియాకు అదికారిక పర్యటనకు విచ్చేయడంతో ఏరియా జీఎం దుర్గం రామచందర్ చేతుల మీదుగా పుష్పగుచ్చం అందజేసి,శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలోఏస్వోటూ జీఎం డి. శ్యాంసుదర్, ఏజీఎం(సివిల్) డి. వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీర్ ఆర్. శ్రీనివాస్, డీజీఎం(పర్సనల్) ఎస్. రమేష్, డీమైసీఎంవో డాక్టర్ మేరి కుమార్, డాక్టర్ శేషగిరిరావు, పర్యావరణ అధికారి జె. శ్రీనివాస్, డీవైపీఎం అవినాష్, డీవైఎఫ్ఎం పి. రమేష్, ఎస్టేట్ అధికారి బాబుల్‌రాజు, సెక్యూరిటీ ఆఫీసర్ కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వృత్తివిద్య కోర్సులకు ఆదరణ

ప్రభాత వార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ప్రస్తుత పరిస్థితుల్లో సాంకేతిక, ఉపాధి కోర్సులకు ఉన్న ఆదరణ జనరల్ కోర్సులకు లేకుండా పోతుంది. టెక్నాలజీ రోజుకు రోజుకు కొత్త పుంతలు తొక్కుతుంది. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న నేపథ్యంలో సాంకేతిక కోర్సులతోపాటు ఉపాధి కోర్సులకు ఆదరణ పెరుగుతుంది. నేటి కంప్యూటర్ యుగంలో జనరల్ కోర్సులు రానురాను మూసివేసే పరిస్థితి రావచ్చని పలువురు విద్యావంతులు మేధావులు అభిప్రాయపడుతున్నారు. టెక్నికల్, ఉపాధి కోర్సులకే మంచి ప్రాధాన్యత లభిస్తుందని కోర్సుల్లో చేరే వారి సంఖ్య కూడా పెరుగుతుంది. జీవితంలో ఉపయోగపడే కోర్సుల్లో చేరితే భవిష్యత్తు బాగుంటుందని విద్యార్థులు అభిప్రాయపడుతున్నారు. అందుకు అనుగుణంగానే పదవ తరగతి పూర్తికాగానే సాంకేతిక , ఉపాధి కోర్సులకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రభుత్వం కూడా జూనియర్, డిగ్రీ కాలేజీల్లో అమలు చేస్తున్న జనరల్ కోర్సుల్లో చేరే విద్యార్థుల సంఖ్య తగ్గుతుండడంతో కొత్త కోర్సులైన సాంకేతిక, ఉపాధి కోర్సులను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. నూతన సంస్కరణలకు, విధానాలకు శ్రీకారం చుడుతుంది. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో జనరల్ కోర్సులకు ఆదరణ తగ్గుతుండగా వృత్తివిద్యా కోర్సులకు మాత్రం ఆదరణ పెరుగుతుంది. దీంతో ప్రభుత్వం కూడా ఒక్కొక్క ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏడు నుంచి 8 వరకు వృత్తివిద్యా కోర్సులను నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్న నేపథ్యంలో సదరు కోర్సుల్లో చేరేందుకు ముందుకు వస్తున్నారు. లెక్చరర్లు కూడా విద్యార్థులకు కోర్సుల్లో చేరితే కలిగే ప్రయోజనాలను వివరిస్తున్నారు. మరోవైపు అవగాహన కల్పిస్తూ విద్యార్థుల సంఖ్య పెంపుకు కృషి చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 8 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 11 కళాశాలలు ఉన్నాయి. మొత్తంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 34 జూనియర్ కాలేజీలు ఉన్నాయి.క్రాప్ ప్రొడక్షన్, డైరీ, ఎం ఎల్ టి, ఎం పి హెచ్ డబ్ల్యు, ఓ ఏ, ఎలక్ట్రికల్ వైరింగ్, ఫిజియోథెరపీ, కంప్యూటర్ సైన్స్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్ తదితర కోర్సులు అమలు చేస్తున్నారు. డైరీ టెక్నాలజీ కోర్సు పూర్తి చేస్తే ప్రభుత్వ పశువైద్యశాలతో పాటు మదర్ మిల్క్ డైరీ ,విజయ, హెరిటేజ్ తదితర పరిశ్రమలలో ఉద్యోగ అవకాశం లభిస్తుంది. ప్రైవేటు ప్రాక్టీస్తో స్వయం ఉపాధి పొందవచ్చు. అంతేకాకుండా బిఎస్సి డైరీ బిఎస్సి బిఎ బీకాం చదువుకోవచ్చు. కంప్యూటర్ సైన్స్ కోర్సు చదివితే ప్రోగ్రాం కంప్యూటర్ ఆపరేటర్ డాటా ప్రాసెసింగ్ ప్రాజెక్టు రిపోర్టర్గా ఉద్యోగ అవకాశాలు ఉంటాయి. అదేవిధంగా కంప్యూటర్ సర్వీసింగ్ సెంటర్ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ ఉపాధి రంగాల్లో అవకాశాలు పొందవచ్చు. ఫిజియోథెరపీ కోర్సు పూర్తి చేస్తే ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో ఉద్యోగాలు వస్తాయి. అంతేకాకుండా ప్రైవేట్ గా ఫిజియోథెరపిస్టు ఆసుపత్రులను ఏర్పాటు చేసుకోవచ్చు. ఎలక్ట్రికల్ టెక్నీషియన్ కోర్సులను పూర్తిచేస్తే జూనియర్ లైన్మెన్ ఎలక్ట్రిసిటీ మెయింటెనెన్స్ ఇంజనీర్స్ సబ్స్టేషన్ ఆపరేటర్స్ మోటార్ వైన్డర్స్ తదితర ఉద్యోగాలు పొందవచ్చు. ప్రైవేటుగా ఎలక్ట్రీషన్ కు సంబంధించి పనులను చేసుకోవచ్చు. మల్టీపర్పస్ హెల్త్ వర్క్ కోర్సు పూర్తి చేస్తే ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో నర్సులుగా పని చేసుకోవచ్చు. అంతేకాకుండా బీఎస్సీ నర్సింగ్ జి ఎన్ ఎం బీఎస్సీ బీకాం తదితర కోర్సులను కూడా చదువుకోవచ్చు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఎక్కువ కోర్సులు అమలు చేస్తున్నారు. ప్రైవేటు కాలేజీల్లో అంతగా పూర్తి విద్య కోర్సులు నిర్వహించడం లేదు. ఈ క్రమంలో ఇప్పటినుంచే లెక్చరర్లు పదవ తరగతి ఉత్తీర్ణులు అయిన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి ప్రచారం చేస్తున్నారు. వృత్తి విద్యా కోర్సుల ప్రయోజనాలను వివరిస్తూ కోర్సుల్లో చేరాలని కోరుతున్నారు. విద్యార్థులతో పాటు తల్లిదండ్రులను కూడా చైతన్య పరుస్తున్నారు. గతంలో వృత్తి విద్యా కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నారో ఏ విధంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందారు ఉదాహరణలతో సహా తెలియజేస్తున్నారు. జూన్ 1 నుంచి జూనియర్ కాలేజీలు వేసవి సెలవల అనంతరం పున ప్రారంభం కానున్నందున ఇప్పటినుంచే పది ఉత్తీర్ణులైన విద్యార్థుల వివరాలను సేకరించి ప్రచారానికి సిద్ధమయ్యారు. ఆయా జిల్లాల స్థాయి ఇంటర్ విద్యాశాఖ అధికారులు కూడా ప్రభుత్వ కాలేజీల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు జనరల్ తో పాటు వృత్తి విద్యా కోర్సుల్లో కూడా పెద్ద సంఖ్యలో విద్యార్థులు చేరేలా చర్యలు తీసుకుంటున్నారు. ఒక్కొక్క కోర్సులో 50 సీట్లు కేటాయించారు. అందుకు అనుగుణంగా అడ్మిషన్ లు ఇస్తున్నారు. ఇకముందు కూడా మరిన్ని వృత్తివిద్యా కోర్సులను జూనియర్ కాలేజీల్లో ప్రవేశ పెట్టేందుకు ప్రభుత్వము, ఇంటర్ బోర్డు అధికారులు యోచిస్తున్నారు. ఇది ఇలా ఉండగా డిగ్రీ కాలేజీల్లో కూడా జనరల్ కోర్సులతోపాటు ఉపాధి కోర్సులను ప్రవేశపెడుతున్నారు. కంప్యూటర్స్, సైబర్ క్రైమ్స్, తదితర సాంకేతిక, వృత్తివిద్యా కోర్సులను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 68 వరకు డిగ్రీ కాలేజీలు ఉన్నాయి. గతంలో 100 వరకు ఉండగా చేరే విద్యార్థుల సంఖ్య తగ్గడంతో కొన్ని కళాశాలలు మూతపడ్డాయి. దీంతో డిగ్రీ కాలేజీల సంఖ్య 68 కి చేరింది. ఇప్పటికీ నల్గొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించని కారణంగా వార్షిక పరీక్షలు నేటికి నిర్వహించలేదు. అధికారులు వాయిదా వేస్తూ వస్తున్నారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు కూడా సాంకేతిక ఉపాధి కోర్సుల వైపు మొగ్గు చూపుతున్న నేపథ్యంలో డిగ్రీ కాలేజీల్లో కూడా ఉపాధి కోర్సులు ప్రవేశపెట్టే విధంగా ప్రభుత్వము అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

## రికార్డుల ట్యాంపరింగులు

ప్రభాతవార్త -భువనగిరి

క్షేత్ర స్థాయిలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ శ్రీకారం చుడుతుంటే యాదాద్రి భువనగిరి జిల్లాలోని పలు తహశీల్దార్ కార్యాలయాల్లో రికార్డుల ట్యాంపరింగ్లు, అక్రమ రిజిస్ట్రేషన్ల పర్వం యథేచ్ఛగా కొనసాగుతున్నాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ధరణి చట్టంలోని లొసుగులను అడ్డం పెట్టుకుని తహశీల్దార్ కార్యాలయంలో పనిచేసే కొంత మంది సిబ్బంది అందిన కాడికి దండుకుంటూ వివాదాలకు తెరలేపుతున్నారు. లిటిగేషన్లనే కలెక్షన్లుగా మల్చుకుంటూ సర్వే నెంబర్లకు సంబంధం లేని వ్యక్తులకు దర్జాగా పట్టాల మార్పిడి చేస్తూ పాసు పుస్తకాలను జారీ చేస్తున్న సంఘటనలు సైతం యాదాద్రి జిల్లాలోని పలు మండలాల్లో చోటు చేసుకున్న వైనంపై నేరుగా జిల్లా కలెక్టర్కు ఫిర్యాదులు వెళ్లిన సంఘటనలు లేకపోలేదు. యాదగిరిగుట్ట మండల పరిధిలో ఓ రెవిన్యూ గ్రామంలో తమ ప్రమేయం లేకుండానే తమ భూములను దొడ్డి దారిన అక్రమ పట్టాలు చేసుకున్నారని ఆరోపణలు చేస్తూ జిల్లా కలెక్టర్కు ఫిర్యాదులు వెళ్లితే విచారణ జరపాలంటూ విచారణ అధికారిగా భువనగిరి ఆర్డీఓకు బాధ్యతలు అప్పగించారు. గుండాల మండలంలో చనిపోయిన వ్యక్తిని బతికించినట్లు సృష్టించిన అధికారిపై చర్యలు తీసుకోవాల్సిన జిల్లా ఉన్నతాధికారులు కొండను తొవ్వి ఎలుకని పట్టారన్న చందనంగా అసలు దోషులను వదిలేసి కింది స్థాయి సిబ్బందిపై చర్యలు తీసుకోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చనిపోయిన వ్యక్తి పేరుమీద ఉన్న భూములను వారసులు బ్రతికే ఉన్నట్లే తప్పుడు రికార్డులు సృష్టించి స్థానిక తహశీల్దార్ను బురిడీ కొట్టించి జిల్లా ఉన్నతాధికారులను తప్పుదారి పట్టించారు. రెవిన్యూ వ్యవస్థకే మచ్చ తెచ్చిన సదరు ఉద్యోగిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా వదిలేసిన వైనంపై అనేక అనుమానాలకు తావిస్తున్నాయి. కాగా గత నెల కొన్ని నెలలుగా గుండాల తహశీల్దార్ కార్యాలయంలో పూర్తి స్థాయిలో విధులు నిర్వహించే తహశీల్దార్ లేకపోవడంతో ఈ మండలంలో రోజు రోజుకు భూ సమస్యలు పేరుకపోతున్నాయే తప్పా పరిష్కార మార్గానికి నోచుకోవడం లేదని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా రాజాపేట, బొమ్మలరామారం, ఆలేరు, బీబీనగర్, భూదాన్పోచంపల్లి, రామన్నపేట తదితర మండలాల్లో సర్వే నెంబర్లల్లో ఉండాల్సిన విస్తీర్ణం కన్నా అడ్డగోలిగి పెంచేస్తూ భూములకు సంబంధం లేని వ్యక్తుల పేరిట పట్టాల మార్పిడి చేశారన్న ఆరోపణలపై విచారణ జరుపకపోవడం తీరు పట్ల అనేక అరోపణలు గుప్పుమంటున్నాయి. వ్యవసాయ భూములను గుంటలుగా వ్యవసాయేతర భూములుగా మార్చవద్దని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ అవేమి పట్టించుకోకుండా కొన్ని మండలాల్లో రెవిన్యూ అధికారులు దర్జాగా రిజిస్ట్రేషన్ల పర్వన్ని కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం ఒకవైపు భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న మహోన్నత లక్ష్యంతో ధరణి పోర్టర్ స్థానంలో భూ భారతి చట్టానికి పురుడుపోసి రెవిన్యూ సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తుంటే కొంత మంది రెవిన్యూ సిబ్బంది దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలన్న లక్ష్యంతో భూ భారతి పోర్టర్ ద్వారా భూ సమస్యలను పరిష్కరించాలని గ్రీవెన్స్ ఆర్జీలను పెట్టుకున్న లబ్ధిదారులను తహశీల్దార్ కార్యాలయానికి పిలిపించుకుని వసూళ్ల పర్వాన్ని యధేచ్ఛగా కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. గుండాల, ఆత్మకూర్, ఆలేరు, మోత్కూరు తదితర మండలాల్లో సాగునీటి వనరుల కోసం సేకరించిన భూ సేకరణలో కోల్పోయిన భూములకు రెట్టింపు భూములను ధరణి పోర్టర్ ఆన్లైన్ పహనీ నుంచి తొలగింపుకు గురైన భూములను తిరిగి తమ పాసు పుస్తకాల్లో చేర్చాలంటూ అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నా వారి గోడు పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ఆర్ఎస్ఆర్లో ఉండాల్సిన విస్తీర్ణం కంటే అదనంగా సెంట్ భూమి ఉన్నా గ్రీవెన్స్లో వచ్చిన ఆర్జీలు తిరస్కరణకే గురౌతున్నాయే తప్పా పరిష్కారంకు నోచుకోవడం లేదు. జిల్లా కలెక్టర్, రెవిన్యూ అదనపు కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో వివాదాస్పదాలు లేకుండా తక్షణమే సమస్యలను పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తున్నా కొంత మంది రెవిన్యూ సిబ్బంది అవేమి తమకు పట్టవన్న చందనంగా వ్యవహారిస్తూ లిటిగేషన్లనే కలెక్షన్లుగా మార్చుకుంటూ జిల్లా ఉన్నతాధికారులను తప్పుదారి పట్టించేలా నివేదికలను పంపించేందుకు దోహదపడుతున్న వక్రబుద్ధి సిబ్బందిపై కొరడా ఝలిపిస్తే అనేక అవకతవకలు వెలుగులోకి వచ్చే అవకాశం లేకపోలేదు. వివాదాలకు సుడి గుండంగా మారిన గుండాల తహశీల్దార్ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది పనితీరుపై అనేక ఆరోపణలు రోజు రోజుకు జిల్లా అధికారులకు ఫిర్యాదుల రూపేనా వెళ్తున్నా ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడిందని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.






### ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## నేడు మైనార్టీ రుణాల కోసం ఇంటర్వ్యూ..

ఇల్లందు టౌన్, మే 7, ప్రభాతవార్త:

రాజీవ్ యువ వికాసం పథకం కింద తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న మైనార్టీల కోసం నేడు పట్టణంలోని మెప్మా కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నామని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తెలిపారు. ఉదయం 11 గంటల నుండీ బ్యాంకర్లు, అధికారులు లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. దరఖాస్తు చేసుకున్న వారు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూ కు హాజరుకావాలని కోరారు. కేవలం మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ లబ్ధిదారులు మాత్రమే హాజరు కావాలన్నారు. మిగతా కార్పొరేషన్లకు తదుపరి ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయన్నారు.

## నిషేధిత ప్లాస్టిక్ సీజ్ చేసిన మున్సిపల్ అధికారులు..

ఇల్లందు టౌన్, మే 7, ప్రభాతవార్త:



పట్టణంలోని కూరగాయల మార్కెట్ ప్రాంతాల్లో బుధవారం మున్సిపల్ అధికారులు ఆకస్మిక తనిఖీ చేసి 5 కేజీల నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను సీజ్ చేశారు. వ్యాపారులు నిల్వ ఉంచిన ప్లాస్టిక్ వస్తువులను గుర్తించి జరిమానా విధించారు. భవిష్యత్తులో ప్లాస్టిక్ వస్తువులను ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 75 మైక్రాన్లకు తక్కువ మందం ప్లాస్టిక్ వాడకాన్ని ప్రభుత్వం నిషేధించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ నిబంధనలను బేఖాతరు చేస్తూ ప్లాస్టిక్ ఉత్పత్తులను విరివిగా వాడుతుండడంతో అధికారులు దాడులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ లాలయ్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మహావీరుడు అల్లూరి సీతారామారాజు

### -పినపాక ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, మే 07 ః



మహావీరుడు అల్లూరి సీతారామారాజు అని, దేశ స్వతంత్ర్యం కోరకు తన ప్రాణాలను అర్పించిన మహనీయులు అని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు పట్టణంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 101 వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులఱ అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అల్లూరి చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, నరెడ్డి పుల్లారెడ్డి, నెల్లూరి నాగేశ్వరరావు, మల్లిడి లోకేష్, సత్రపల్లి సాంబశివరావు, క్షత్రియ సేవా సమితి సభ్యులు, ఇతర పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో ఘనంగా వాసవి మాత జన్మదిన వేడుకలు

**- వాసవి మాతకు ప్రత్యేక పూజలు**

**- ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఆర్యవైశ్య విద్యార్థులకు సత్కారం**

**దమ్మపేట, మే 7 ప్రభాతవార్త:**





దమ్మపే టమందలపల్లి గ్రామల మధ్యలో వేంచేసిఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్‌ల ఆధ్వర్యంలో వాసవి మాత జయంతి వేడుకలను బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ నేపథ్యంలో కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణాన్ని శోభయమానంగా అలంకరించగా ఉదయం 6 గంటలకు కలిశస్థాపన, వాసవి మాతకు పంచామృత అభిషేకాలు, నూతన వస్త్రాలంకరణ నిర్వహించారు. అనంతరం చిన్నారులచే కన్యక పూజలు జరిపారు. తదుపరి అయ్యప్ప స్వామి దేవాలయం నుండి దమ్మపేట పుర వీధుల్లో ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా 10వ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన ఆర్యవైశ్య విద్యార్థుల ను ఘనంగా సన్మానించి అభినందించారు. మద్యాహ్నం ఆలయ ప్రాంగణంలో నారాయణ సేవ అన్నదాన కార్యక్రమాన్ని జరిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దారా ప్రసాద్, వాసవి క్లబ్ అధ్యక్షులు మండవల్లి సురేష్, వెంకటేశ్వరావు, అత్తులూరి పోసి, పసుమర్తి రాంభద్రం, దారా యుగంధర్, మాడా లక్ష్మీనారాయణ, ప్రదీప్, వినోద్, అడపా సాయి, సాయిరాం, ఆర్య వైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పంట సాగులో మెలకువలు పాటించాలి

**- వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు**

**దమ్మపేట రూరల్, మే 7 ప్రభాతవార్త :**



రైతులు పంటల సాగులో మెలకువలు పాటించాలని వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు అన్నారు. బుధవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమాన్ని మండల పరిధిలోని మారప్పగూడెం గ్రామంలో స్థానిక వ్యవసాయ కళాశాల అశ్వరావుపేట వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె. హేమంత్ కుమార్ మాట్లాడుతూ రైతులు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా రసాయన ఎరువులను సమతుల్యంగా వాడాలన్నారు. యూరియాను, అదేవిధంగా రసాయనాలను తగిన మోతాదులో వాడటం వలన సాగు ఖర్చులు తగ్గించుకొని అధిక నికర లాభాలు పొందవచ్చు అని తెలిపారు. రైతులు పంట సాగులో పాటించవలసిన శాస్త్రీయ మెలకువలు గురించి వివరించారు. రైతులు, విత్తనాలు, రసాయనాలు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా రసీదును తీసుకుని భద్రపరచుకోవాలని ఏవైనా సమస్యలు వచ్చినట్లయితే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని అదేవిధంగా సాగునీరు వినియోగంలో శాస్త్రీయ మెలకువలను రైతులకు వ్యవసాయ సహా సంచాలకులు డాక్టర్ కే. రవికుమార్ వివరించారు. భూసార పరీక్షలకు, మట్టి నమూనాను ఏ విధంగా సేకరించాలి ఏ పోషకాలను, పంటలకు ఏ మోదాలో ఏ విధంగా వాడాలో, పంట మార్పిడి వలన కలిగే ప్రయోజనాలు, పంటల సాగులో పాటించాల్సినటువంటి మెలకువలు, పంట అవశేషాలను, భూమిలో కలియ పెట్టుకోవడం వల్ల కలిగేటువంటి ప్రయోజనాలను వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్త డాక్టర్ ఆర్. రమేష్, దమ్మపేట మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, దమ్మపేట మండల ఉద్యానాధికారి సందీప్ రైతులకు వివరించారు. రైతులు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని చేపట్టి శాస్త్రవేత్తలను, రైతులకు మరింత చెరువ చేస్తున్న వ్యవసాయ విశ్వ విద్యాలయం కృషిని చీపురుగూడెం ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు అభినందించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, వినోద్ ,అనుబాబు, కేశవ రావు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, మారప్పగూడెం, చీపురుగూడెం రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా వాసవి మాత జన్మదిన వేడుకలు

**- 365 కలిశాలతో అభిషేకాలు**

**- ప్రత్యేక కుంకుమ పూజలు**

**అశ్వారావుపేట రూరల్, మే 7 ప్రభాతవార్త:**



శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో జరిగిన వేడుకలకు ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా క్రతువుల్లో పాల్గొన్నారు. ఈ క్రమంలో విఘ్నేశ్వరపూజ, పుణ్యాహా వాచనము, ధ్వజారోహణం, అఖండ దీపారాధన, మండపారాధణ, కన్యకాంబ ప్రీతిక 365 కలిశములతో అమ్మవారికి సుగంధ ద్రవ్యములతో అభిషేకాలు, 102 మంది కన్నె పిల్లలచే, 108 మంది సుమంగళి స్త్రీలచే అమ్మవారికి కుంకుమ పూజలు జరిపారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## అశ్వారావుపేట వారపు సంత వేలం పాట

**- రూ.1.56వేలకు దక్కించుకున్న ఉదయ్ కుమార్**



**అశ్వారావుపేట అర్బన్, మే 7 ప్రభాతవార్త:**

మండల కేంద్రం అశ్వారావుపేటలో ప్రతీ వారం జరుగు వారపు సంతకు సంబంధించిన వేలంపాటను బుధవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ వేలంపాట పాడుకున్న వారు వారపు సంతలో దుకాణాలు ఏర్పాటు చేసుకున్న వారి వద్ద మున్సిపాలిటీ నిర్వహించిన ధర ప్రకారం ఒక ఏడాది కాలం పాటు వసూలు చేసుకోవచ్చును. కాగా పట్టణానికి చెందిన కాంద్రకోట ఉదయ్ కుమార్ రూ.1.56లక్షలకు వారపు సంతను పాడుకొని దక్కించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమీషనర్ సుజాత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నా జయప్రదం చేయండి

**- మాస్కలైన్ జిల్లా నాయకురాలు తోడెం దుర్గమ్మ**

**దమ్మపేట, మే 7 ప్రభాతవార్త:**



అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైద్రాబాద్ ఇందిరా పార్క్ వద్ద మే 8 జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్కలైన్ జిల్లా నాయకురాలు తోడెం దుర్గమ్మ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం ధర్నా ప్రచార పోస్టర్‌ను రైతు నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తోడం దుర్గమ్మ, పాల్వంచ డివిజన్ అధ్యక్షులు పండూరి వీరబాబులు మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశ రైతాంగం అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండిరచిన అన్ని రకాల పంటలకు కనీస మద్దతు ధర చట్టబద్ధత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కార్పొరేట్ అనుకూల నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని, వ్యవసాయ పంటలపై ఇచ్చిన రుణాలను రద్దుచేసి సీజన్‌లో మళ్ళీ రైతులకు రుణాలు ఇవ్వాలని, వ్యవసాయ రంగాన్ని కాపాడాలని వారు ప్రభుత్వాన్ని సూచించారు. పేద రైతులు పేదలు సాగుకు అనుకూలంగా ఉన్న పోడు భూములకు సమగ్రంగా సర్వే జరిపి వారికి పట్టాలి ఇచ్చి హక్కు కల్పించాలని వారు కోరారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇదిస్తున్న శుంకాలకు భారత ప్రభుత్వ లొంగొద్దని కేంద్ర ప్రభుత్వాన్ని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో గంగాధర నాగమణి, జుంజునూరి ముక్తేశ్వరి, సంధ్యరాణి, పానుగండి సత్యవతి, కుందవరపు దుర్గ, శీలం మారేశ్వరి, నాగలక్ష్మి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## అచ్యుతాపురంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

**అశ్వారావుపేట రూరల్, మే 7 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామంలో ఎజి కళాశాల ఆధ్వర్యంలో బుధవారం రైతుముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎజి కళాశాల డీన్ డాక్టర్ హేమంత్‌కుమార్ మాట్లాడుతూ యూరియా ఎక్కువగా వాడటం వలన వచ్చే అధిక ఖర్చు గురించి, రసాయన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాల గురించి, సేంద్రీయ ఎరువుల వాడకం గురించి వివరించారు. నీటిని సమృద్ధిగా వాడాలని, పంటమార్పిడి పద్ధతి పాటించాలని, చెట్లని పెంచి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మధుసూధన్‌రెడ్డి, వ్యవసాయ సహాయ సంచాలకులు పి రవికుమార్, వ్వయసాయ అధికారి శివరామ ప్రసాద్, ఉద్యాన అధికారి వేణుమాధవ్, వ్యవసాయ విస్తరణ అధికారులు సతీష్, సూరిబాబు, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి మందిరం నందు ఆరాధాన మహోత్సవం

**వైరా,మే07,ప్రభాతవార్త:**

వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సమీపంలో గల శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి మందిరం నందు స్వామి వారి ఆరాధన మహోత్సవం బుదవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి రుద్రాక్షల నర్సింహాచారి మాట్లాడుతూ అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు భూత భవిష్యత్ వర్తమాన కాలజ్ఞాన శాసనకర్త జాతి మత కుల బేద రహిత సంఘ సంస్కర్త విరాట్ స్వరాట్ సామ్రాట్ స్వరూపలైన శ్రీశ్రీశ్రీ మద్దిరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల వారు లోక కళ్యాణం కోసం వైశాఖ శుద్ధ దశమి నాడు సచ్చిదానంద స్వరూపుడుపైచూపు నిలిపి తపోవజ్ఞానముతో జీవ సమాధి ప్రవేశం చేశారు. స్వామి వారు జీవ సమాధి తపోవనిష్ట పొంది నేటికి 332 సంవత్సరాలు అవుతుంది. ఆ శుభదినం పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఆరాధనా మహోత్సవాలు జరుపుకొనుచున్నారని, కాని వైరా పట్టణంలో నియోజకవర్గ హెడ్ క్వార్టర్లు స్వామి వారికి గుడికి స్థలం కావాలని ప్రభుత్వానికి విన్నవించారు. స్వామి వారి ఆరాధన ఉత్సవాల్లో భాగంగా అయ్యప్పస్వామి ఆలయం దగనగర గల చింతోజు నాగేశ్వరరావు ఇంటి దగనగర స్వామి వారి చిత్రపటము, ధ్వజమునకు పూజలు నిర్వహించి ద్విచక్ర వాహనాల ర్యాలీతో ఊరేగింపుగా బయల్దేరి శాంతినగర్, సత్రంబజార్, గాంధిచౌక్, కూరగాయల మార్కెట్, బ్రాహ్మణపల్లి, రింగు రోడ్డు మార్గం ద్వారా స్వామి వారి మందిరానికి చేరుకున్నారు. ఊరేగింపుగా తీసుకొచ్చినటువంటి స్వామి వారి ధ్వజమును స్వామి వారి మందిరం దగనగర ప్రతిష్ట చేశారు. స్వామి వారి మందిరం దగ్గర ఏర్పాటు చేసిన మండపంలో స్వామి వారి జీవ సమాధి వదనద చింతోజు నాగేశ్వరరావు దంపతులచే పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల తర్వాత స్వామి వారి జీవ సమాధిని భక్తులు దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన సంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో



విశ్వబ్రాహ్మణ సంంఘం రాష్ట్ర కార్యదర్శి, మండల అధ్యక్షులు రుద్రాక్షల నర్సింహాచారి దంపతులు, తూమాటి వీరబ్రహ్మాచారి, బండారు అనంతచారి, తూమాటి శ్రీరాములు, సజ్జనపు పర్వతాచారి, తాటికొండ నాగేశ్వరరావు, శోభనాచారి, రంగు శ్రీనివాసచారి, ఎలగందుల రమణాచారి, దంతోజు వెంకటాచారి, చిట్టోజు నాగేశ్వరరావు, ధోనోజు సుబ్బారావు, కృష్ణ, మోదేపల్లి అప్పారావు, అర్చకులు రంగు పాపాచార్యులు పూజలు నిర్వహించారు. ఇంకా కూరగాయల వ్యాపారులు అలాగే మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి అన్నప్రసాదం స్వీకరించారు.

## తల్లాడలో వాసవి జయంతి

**తల్లాడ, మే 07, ప్రభాతవార్త**



స్థానిక వాసవి కళ్యాణ మండపంలో వాసవి జయంతి సందర్భంగా ఆర్యవైశ్య మహిళలు జయంతి ఉత్సవాలు జరుపుకున్నారు. బుధవారం నుండి ప్రారంభమైన పూజా కార్యక్రమాల్లో మహిళలు పాల్గొని, వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ఆర్డిఓ

**తల్లాడ, మే 07, ప్రభాతవార్త**



మండల పరిధిలోని రేజర్ల, తెలగారం, బిల్లుపాడు, వెంగన్నపేట గ్రామాలలో కల్లూరు ఆర్డిఓ ఎల్. రాజేంద్ర గౌడ్ పరిశీలించారు. ఆయా గ్రామాల్లో గెజిటెడ్ అధికారి ఇందిరమ్మ ఇళ్ళను విచారించిన అనంతరం కల్లూరు ఆర్డిఓ ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ ఖాజా మొయినుద్దీన్ పాల్గొన్నారు.

## నేడు కామేపల్లిలో భారత ఆర్మీ సైన్యానికి మద్దతుగా ర్యాలీ, మానవహారం

**కామేపల్లి, మే 7 ప్రభాతవార్త :**

జమ్మూ కాశ్మీర్ లో పహాల్గా వద్ద మన దేశ ప్రజలను 28 మందిని అతి కిరాతకంగా దారుణంగా మారణహోమం సృష్టించిన పాకిస్తాన్ ఉగ్రవాదుల స్థావరాలపై మెరుపుదాడి చేసిన భారత త్రివిధ దళాలకు మద్దతుగా కామేపల్లి వివేకానం ద సెంటర్ లో గురువారం ఉద యం 10 గంటలకు మనవ హారం,ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బిజెపి మండల అధ్యక్షులు జర్పల రామారావు, రాష్ట్ర నాయకు లు భూక్య శ్రీను నాయక్, మండల ప్రధాన కార్యదర్శి జర్పల కృష్ణ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహా రెడ్డి,బి ఆర్ ఎస్ జిల్లా నాయ కులు అంతోటి అచ్చయ్య,టి డిపి మండల అధ్యక్షులు పు చ్చకాయల సత్యనారాయణ బుధవారం తెలిపారు.పార్టీల కు అతీతంగా రాజకీయ నా యకులు,ప్రజలు అధిక సం ఖ్యలో పాల్గొని ఈ మానవహా రం కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని వారు కోరారు.

## ఆడ పిల్ల జన్మించడం ఇంటికి అదృష్టం



**తల్లాడ, మే 07, ప్రభాతవార్త**

ఆడ పిల్ల జన్మించడం ఇంటికి అదృష్టమని తల్లాడ మండల స్పెషలాఫీసర్ శివ కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పాత మిట్టపల్లి గ్రామంలో మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా స్పెషలాఫీసర్ ఆధ్వర్యంలో పల్లె దవఖానా వైద్యులు డాక్టర్ విజయ్‌చందర్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు రోజా, సత్యావతి, రమ్యకుమారి ఆధ్వర్యంలో వారి ఇంటికి వెళ్ళి తల్లిదండ్రులను సన్మానించిన అనంతరం వారు మాట్లాడుతూ ఆడ పిల్ల జన్మించడం సమాజానికి గౌరవ ప్రదమని అన్నారు. ఈ సందర్భంగా అమ్మాయి తల్లిదండ్రులను సన్మానించి, సర్టిఫికేట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి దుర్గా ప్రసాద్, అన్నపూర్ణ, అశా కార్యకర్త శ్వేత పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ బాధితులకు లక్ష రూపాయల ఆర్ధిక సహాయం



**తల్లాడ, మే 07, ప్రభాతవార్త**

గ్యాస్ సిలిండర్ బాధితులకు ఎంఎంహెచ్‌హెచ్ ఫౌండేషన్ నిర్వాహకులు బుధవారం రూ. లక్ష సహాయం అందజేశారు. ఇటీవల సిలిండర్ పేలిన సంఘటనలో నలుగురు మృత్యువాతకు గురికాగా, ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉండగా సంస్థ బాధ్యులు తమ వంతు కర్తవ్యంగా లక్ష రూపాయలు ఆర్ధిక సహాయం అందించి తమ ఉదారతను చాటుకున్నారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు సంస్థ తరఫున హితోదికంగా సహాయం అందించడంతో సంస్థ గుర్తింపు పొందింది. ఈ కార్యక్రమంలో సంస్థ బాధ్యులు వడ్డాణపు నరేష్, పొన్న శ్రీకాంత్, చిట్టెం బ్రహ్మం, అజయ్, మారేష్, షేక్ పెంటూ సాహెబ్ పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## ఆడ పిల్లలు జన్మించటం అదృష్టంగా భావించాలి

### - మగ పిల్లలతో సమానంగా పెంచాలి

### - మండల స్పెషల్ ఆఫీసర్ ఎంవి మధుసూదన్

**కామేపల్లి, మే 7 ప్రభాతవార్త:**



ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కామేపల్లి మండలం కొమ్మినేపల్లిలో మా ఇంటి మణిదీపం కార్యక్ర మం ను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడపిల్లకు జన్మనిచ్చిన లాకావత్ అశోక్ రాధా దంపతులను శాలువా కప్పి మండల స్పెషల్ ఆఫీసర్ ఎంవి మధుసూదన్, సన్మానించి స్వీట్ బాక్స్, ప్రశంస పత్రంను అందజేశారు.జ న్మించిన ఆడబిడ్డలకు దుస్తుల ను సైతం అందజేశారు. ఆడపి ల్లలను ప్రతి తల్లిదండ్రులు మ గ పిల్లలతో సమానంగా పెంచా లని,వారికి సమాన హక్కులు కల్పించాలని కోరారు. ఆడపిల్లలను పుట్ట నిద్దాం,చదవనిద్దాం ,ఎదగని ద్దాం అన్నారు.సమా జంలో ఆడపిల్లల అభివృద్ధి, సంక్షేమానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.రవీందర్. సిడిపిఓ ఎన్.దయా మణి. ఎంపీఓ పి.ప్రభాకర్ రెడ్డి, ముచ్చర్ల సెక్టార్ సూపర్వైజర్ జి.కృష్ణకుమారి, పంచాయతీ కార్యదర్శి జి.శంకర్ పాల్గొన్నారు.

## ఆడపిల్లతోనే ఇంటికి పరిపూర్ణత

### - ఆడ కూతురికి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు సన్మానం

**కారేపల్లి, మే 07 ప్రభాతవార్త:**

ఆడపిల్లలకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు భారంగా కాకుండా వరంలా భావించాలని,ఆడపిల్ల పుట్టడం అదృష్టమని మండల ప్రత్యేక అధికారి నవీన్ బాబు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి సురేందర్ ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ లు అన్నారు.బుధవారం రావోజీ తండాలో మా పాప మణిదీపం కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లకు జన్మనిచ్చిన దంపతులకు శాలువాకప్పి సత్కరించారు.కలెక్టర్ ఆదేశాల మేరకు ఆడపిల్ల పుట్టిన వారి ఇంటికి అధికారులు వెళ్లి కలెక్టర్ ద్వారా పంపించినటువంటి స్వీట్ బాక్స్,శాలువాతో ఆ దపతులకు కప్పి సత్కరించి,ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మన ఆలోచనల్లో మార్పు వస్తే ఇంట్లో పుట్టిన ఆడపిల్లలకు,మగ పిల్లలతో సమానంగా చూడడం జరుగుతుందని అన్నారు.ఆడపిల్లలకు మంచి విద్య, వారి అభివృద్ధికి ప్రోత్సాహం అందజేయాలని తెలిపారు.ఆడపిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి వారి భావాలకు గౌరవం ఇస్తూ కుటుంబ సభ్యులు తోడుగా నిలువాలని అన్నారు.స్త్రీ, పురుషుల మధ్య వ్యత్యాసం సమాజంలో తొలగించాలని,సమాజంలో ఆడపిల్ల ఆవశ్యకత ఏలాంటిదో వివరించారు. ఈ కార్యక్రమములో ఎమ్మార్వో సంపత్ కుమార్,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు కనకయ్య**

*పినపాక ప్రభాత వార్త, మే 7:*



అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు,ఇంటి స్థలాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు.సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మండల కార్యదర్శి దుబ్బ గోవర్ధన్ ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ అద్దంకి నరేష్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ పథకంలో ఇండ్లు కట్టిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 16 నెలలు అవుతున్న పేదలకు పూర్తి స్థాయిలో ఆ దిశగా ప్రభుత్వ కార్యాచరణ లేదన్నారు.కేవలం గ్రామాల్లో కొంతమందికి మాత్రమే ఇల్లు కేటాయించారని విమర్శించారు. రాష్ట్రంలో 30 లక్షల కుటుంబాలు సొంత ఇల్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామంలో కొంతమందికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పడం సమంజసం కాదన్నారు.అర్హులైన పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం వెంటనే అర్హులైన పేదలందరికీ ఇల్లు మంజూరు చేయాలన్నారు. పేద ప్రజలందరకు న్యాయం జరగకపోతే ప్రజలు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత మత ఘర్షణలు సృష్టించడంతోపాటు దేశ సమైక్యతకు సమగ్రతకు భంగం వాటిల్లే పద్ధతిలో వ్యవహరిస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటీకరణ చేస్తూ నిరుద్యోగ సమస్యని పెంచడంతోపాటు దేశ సంపదనంతా కార్పొరేట్ శక్తులకు ధారాధత్వం చేసిన ఘనత మోడీ ప్రభుత్వానికే దక్కిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం పార్టీ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న,మణుగూరు మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, మడివి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్లో ప్రవేశాలకు జూనియర్ కాలేజీ సిబ్బంది ప్రచారం

**- ఉత్తమ ఫలితాలు అందిస్తున్న జూనియర్ కాలేజీ**

**- కళాశాల ప్రిన్సిపాల్ విజయ కుమారి**

*కారేపల్లి మే 7 ప్రభాతవార్త :*



జూనియర్ కాలేజీలలో విద్యార్థులకు ప్రభుత్వం మౌలిక వసతులు అందజేస్తుందని ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు వస్తున్నాయని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ తీసుకోవాలని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ కుమారి అన్నారు. మండల పరిధిలోని విశ్వనాథపల్లి పేరేపల్లి పోచారం గేట్ కారేపల్లి ఖమ్మం రఘునాథపాలెం గోవింద్ రాల ఇల్లందు ప్రాంతాల్లో ఇంటింటికి తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి కరపత్రాలను అందజేస్తూ కళాశాలలో చేరవలసిందిగా సిబ్బంది ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల కారేపల్లి 2024 25 మార్చి రిజల్ట్స్ 70 రిజల్ట్ తీసుకొని వచ్చి ఖమ్మం జిల్లాలో మంచి స్థానంలో ఉందన్నారు. కార్పొరేట్ స్థాయి విద్యకు దీటుగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు మంచి ప్రతిభ కనబరుస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం మౌలిక వసతులను సమకూరుస్తుందని తెలిపారు. కళాశాలలో చేరే విద్యార్థులకు ఉచిత హాస్టల్ వసతి పాఠ్యపుస్తకాలు బస్సు పాస్ ఎంసెట్ కోచింగ్ ఇస్తున్నట్లు తెలిపారు ఈ కళాశాలలో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# నేడు ఆలయ ప్రాంగణంలో వేలం పాటలు

*కారేపల్లి మే 7 ప్రభాతవార్త :*



సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామం కోట మైసమ్మ దేవాలయం ప్రాంగణంలో గురువారం దుకాణాల సముదాయం కొబ్బరి చిప్పలు ప్రోగు చేయడం కు సంబంధించి బహిరంగ వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ అధికారి వేణుగోపాలచార్యులు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో బుధవారం మాట్లాడుతూ దుకాణాల సముదాయము టెంటు సామాన్లు సప్లై చేయుట కొబ్బరి చిప్పలు రోగు చేయుట గూర్చి వేలం ఆసక్తి కలవారు డిపాజిట్ చెల్లించి పాటలు పాల్గొనాలని కోరారు. వేలం పాటలు కేవలం ఒక సంవత్సరం కాలానికి మాత్రమే పరిమితి ఉంటుందన్నారు.ఈ వేలంపాట శకమీషనర్, దేవాదాయశాఖ, హైద్రాబాద్ వారి ఉత్తర్వులకు లోబడి యుండును.ఈ వేలంపాటలో పాల్గొనువారు పై తెలిపిన డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొన వలెను.దేవస్థానమునకు బకాయి ఉన్నవారు కాని, దేవస్థానము సొమ్ము చెల్లింపులో జాప్యము చేసినవారు దేవాదాయశాఖ ఉద్యోగస్తులు మైనర్లు బహిరంగవేలంలో పాల్గొనుటకు అనర్హులు. అని తెలిపారు హెచ్చుపాటదారుడు డిపాజిట్తో సంబంధం లేకుండా హెచ్చుపాట మొత్తంలో సగం సొమ్ము, పాట ముగిసిన వెంటనే చెల్లించాల్సి ఉంటుందన్నారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

# మన్యం వీరుడు అల్లూరి పోరాట స్ఫూర్తితో ఉద్యమిద్దాం

**- పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్వి రాకేష్**



*కామేపల్లి, మే 7 ప్రభాతవార్త:*

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 100 వ, వర్ధంతి సందర్భంగా కామేపల్లి మండలం ఊటుకూరు గ్రామం లోని అల్లూరి విగ్రహానికి బుధవారం ఘనంగా నివాళు లు అర్పించారు.అల్లూరి వర్ధంతి సభను ఉద్దేశించి ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యద ర్శి ఎన్ వి రాకేష్ మాట్లాడుతూ బ్రిటిష్ వలసవాదులకు వ్యతి రేకంగా విశాఖ మన్యం ప్రాంతం లో అడవి బిడ్డలను కూడగట్టి వారికి అక్షరాలను యుద్ధం నై పుణ్యాలను నేర్పించి పోరాట బాటలో నడిపిన అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో నేటి యువతరం మతోన్మాదానికి వ్యతిరేకంగా స్వదేశీ పాలకుల దోపిడీ విధానాలకు వ్యతిరేకం గా పోరాడుదామని మన్యం వీరుడు అల్లూరి ఆనాడు ఈ దేశ సంపదను దోచుకుంటున్న వలస వాదులకు వ్యతిరేకంగా పోరాటం చేశాడని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫల మయ్యాయి.విద్యార్థి యువకు లు అల్లూరి అందించిన స్ఫూర్తి తో ఉద్యోగ ఉపాధ్యాయ అవ కాశాలకై ఉచిత విద్య వైద్యం కై పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సాయి,రమేష్ దాస్,రాజు పాల్గొన్నారు.




# కుటుంబ విజయాల్లో నారీమణులదే ముఖ్య పాత్ర

**- ఎంపీడీవో చంద్రశేఖర్**

*కల్లూరు, మే 7, ప్రభాతవార్త:*



కుటుంబ విజయాలలో నారీమణులదే ముఖ్య పాత్ర అని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. కల్లూరు జిపి పరిధిలో అంబేద్కర్ నగర్ లోని రొయ్యల సుజాత, కిషోర్ దంపతుల బాలింత గృహంలో ఐసిడిఎస్ కల్లూరు సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన మా ఇంటి మణి దీపం కార్యక్రమంలో చంద్రశేఖర్ మాట్లాడుతూ నేటి ఆడపిల్లలు అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో ఉన్నారని అన్నారు. ఏ సి డి పి ఓ రత్తమ్మ మాట్లాడుతూ భేటీ జన్మోత్సవ్ కార్యక్రమంలో భాగంగా న్యూ బార్న్ బేబీ సెలబ్రేషన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామన్నారు. బాలింత సుజాత కుటుంబ సభ్యులందరినీ శాలువాతో ఘనంగా సన్మానించి, ప్రశంసా పత్రాన్ని, స్వీట్ బాక్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రాజకుమారి, సావిత్రి, హేమలత, శ్రీలక్ష్మి ఆయా మోనిక తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వివరాలు పరిశీలన

*పెనుబల్లి, మే 07, ప్రభాతవార్త :*



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇండ్ల ప్రదేశాన్ని కల్లూరు ఆర్డీవో రాజేందర్ బుధవారం తనిఖీ చేపట్టారు. పెనుబల్లి మండలంలోని రామచంద్రరావు బంజర్, కుప్పెనగుంట్ల, కే డబ్ల్యూ చౌడవరం, తాళ్ళపెంట గ్రామాలలో ని ఇందిరమ్మ ఇళ్ల మంజూరైన లబ్ధిదారులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారుల అర్హతలను వివరాలను సేకరించి తనిఖీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అన్నపూర్ణ, ఇతర కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 12న ప్రభుత్వ ఐటీఐలో అప్రెంటీస్‌మేళా

**- ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ బి.రవి**

*మణుగూరు, ప్రభాతవార్త, మే 07 :*



ఈ నెల 12న మణుగూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటీస్ మేళా నిర్వహించనున్నట్లు మణుగూరు ఐటీఐ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ బి.రవి తెలిపారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో ఐటీఐ పూర్తిచేసిన యువత కోసం నిర్వహిస్తున్న అప్రెంటీస్‌మేళాలలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ అప్రెంటీస్‌మేళా కోసం హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ కంపెనీలు హాజరవుతున్నట్లు, ఐటీఐ పూర్తిచేసి అప్రెంటీస్ చేయనివారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# అర్హులైన పేదలు అందరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలి

**-సిపిఎం రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి సరళ డిమాండ్**

**-సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా, ఆంధోళన**

**నేలకొండపల్లి, మే 7 ప్రభాతవార్తః**



రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలు అందరికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూర్ చేయాలని సిపిఎం రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి సరళ డిమాండ్ చేసారు. బుధవారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు మండల సిపిఎం పార్టీ జనరల్‌బాడీ సమావేశం ఆపార్టీ నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. అనంతరం, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు స్దానిక సిపిఎం పార్టీ కార్యాలయం నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకు నినాధాలు చేస్తూ ప్రదర్శన జరిపి ధర్నా, ఆంధోళన నిర్వహించారు. అనంతరం స్దానిక ఎంపివో శివకు వారు వినతిపత్రం అందచేసారు. అంతకు ముందు జరిగిన సమావేశంలో బుగ్గవీటి సరళ మాట్లాడుతూ రాష్ట్రలో ఆర్దిక లోటు పరిస్దితుల దృష్ట్యా ప్రభుత్వం ప్రజా సంక్షేమ పధకాలను కొనసాగించలేమని చెప్పడం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసమర్ద విధానాలకు నిదర్శనమని ఆమె విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీ అధికారం లోకి రాక ముందు రాష్ట్ర ఆర్దిక పరిస్దితి తెలుసుకోకుండానే ప్రజలకు ఆరు గ్యారెంటీల హామీలను ఎలా ఇచ్చారని ఆమె ప్రశ్నించారు. ఇందిరమ్మ కమిటీలలో అవకతవకలు నెలకొన్నాయని ఆమె ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా పునరాలోచించి ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆమె చెప్పారు. లేని యెడల పెద్దఎత్తున ప్రజా ఆంధోళన జరుపుతామని ఆమె హెచ్చరించారు. అలాగే, ఈ నెల 20వ తేదీన జాతీయ కార్మిక సంఘాలు, కూలీ సంఘాలు, రైతుల సంఘాలు, ఉమన్ వర్కర్స్, స్కీమ్ వర్కర్స్ ఆధ్వర్యంలో చేపట్టిన భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని ఆమె పిలుపు నిచ్చారు. అంతేకాక, ఈ నెల 18వ తేదీన నేలకొండపల్లి లోని సిపిఎం కార్యాలయం నందు ఎన్‌జిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నెలనెల ఉచిత మెగా వైద్య శిభిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, షేక్.బసీరుద్దీన్, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, ఎన్‌జిఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, మండల సిపిఎం నాయకులు రచ్చ నర్సింహరావు, బెల్ల ం లక్ష్మీ, భూక్య కృష్ణ, కోదండరామారావు, బలుసు హనుమంతరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, మారుతి కొండలరావు, డేగల వెంకటేశ్వరరావు, ఇంటూరి అశోక్, దండా సూర్యనారాయణ, రాసాల నవీన్, పెద్దిరాజు నర్సయ్య, ఎరదేశి నర్సింహరావు, బొడ్డు మధు, శీలం అప్పారావు, దుగ్గి నర్సింహరావు, బలుసు ప్రమీల, ఎలమద్ది లెనిన్, చింతలపాటి భాస్కర్, కేవి చారీ, దండా సైదారావు, సామాల మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

**రుద్రంపూర్, మే 7 – ప్రభాతవార్త:**

సింగరేణి ఆధ్వర్యంలో కొత్తగూడెం, సత్తుపల్లి ప్రాంత నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ ఉచిత శిక్షణ ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు కొత్తగూడెం ఏరియాలోని సింగరేణి కుటుంబాల, మాజీ సింగరేణి ఉద్యోగుల మరియు సింగరేణి ప్రాజెక్ట్ ప్రభావిత పునరావాస, పరిసర గ్రామాల నిరుద్యోగ యువతకు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ కోర్సులపై నిర్వహించే ఉచిత శిక్షణా కోర్సులకు ధరఖాస్తు చేసుకొనవలసినదిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలెలేం రాజు గారు పత్రికా ప్రకటనలో భాగముగా తెలియజేశారు. ఒక్కొక్క బ్యాచ్ కు 30 మందికి శిక్షణ ఇవ్వబడుతుందని, ఆసక్తి కలిగిన కొత్తగూడెం ఏరియా పరిసర గ్రామాలకు చెందిన 18 నుండి 28 సంవత్సరాల వయసున్న నిరుద్యోగ యువతి, యువకులు తమ దరఖాస్తులను 31.05.2025 లోపు వారి దరఖాస్తుల తో పాటు మూడు ఆధార్ కార్డు జిరాక్స్, విద్యా అర్హత సర్టిఫికెట్స్ జిరాక్స్, రేషన్ కార్డ్ జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫొటోస్, కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ మైనింగ్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ (యం.వి.టి.సి) కార్యాలయం నందు సమర్పించాలని తెలియజేశారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే మొబైల్ నెంబర్ 9866117145 ను సంప్రదించగలరు. కావున ఇట్టి అవకాశాన్ని కొత్తగూడెం ఏరియా మరియు సత్తుపల్లి పరిసరప్రాంతాల సింగరేణి కుటుంబాల, మాజీ సింగరేణి ఉద్యోగుల మరియు సింగరేణి ప్రాజెక్ట్ ప్రభావిత పునరావాస, పరిసర గ్రామాల నిరుద్యోగ నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు తెలియజేశారు.

## ఎల్ఐసి ఏజెంట్ కు సన్మానం

**కారేపల్లి: మే 7 ప్రభాతవార్త:**

ఇన్సూరెన్స్ రంగంలో ప్రతిష్టాత్మకమైన ఎం.డి.అర్.టి ఏజెంట్ గా ఆరోసారి అర్హత సాధించిన కారేపల్లి కి చెందిన సీనియర్ ఎల్ఐసి ఏజెంట్ ఇందుర్తి సురేందర్ రెడ్డిని ఎల్ఐసి సంస్థ వరంగల్ డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్లు కె. సుధాకర్ బాబు, ఎం.సుబ్రహ్మణ్యన్,మార్కెటింగ్ మేనేజర్ ఎన్.గోపాలకృష్ణ లు వరంగల్లో ఘనంగా సన్మానించారు.ప్రపంచవ్యాప్తంగా అన్ని ఇన్సూరెన్స్ కంపెనీల ఏజెంట్ల తో జరిగే మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్ (ఎం.డి.అర్.టి) సమావేశానికి కొత్తగూడెం బ్రాంచ్ నుండి గత ఆరు సంవత్సరాలుగా అర్హత సాధించిన సందర్భంగా లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వరంగల్ డివిజన్ అధికారులు వరంగల్ లో తనను సన్మానించి జ్ఞాపిక ను అందించినట్లు సురేందర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా పాలసీదారులకు ఎల్ఐసి అధికారులకు సురేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.




## త్వరతిగతిన ధాన్యం మిల్లులకు తరలించాలి

**- సివిల్ సప్లై డీఎం శ్రీలత**

**కూసుమంచి, మే 7 (ప్రభాతవార్త) :**



ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కాంటాలు వేసిన ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలని సివిల్ సప్లై డీఎం శ్రీలత కొనుగోలు కేంద్రాల బాధ్యులకు సూచించారు. బుధవారం కూసుమంచి మండలంలోని చేగొమ్మ, జీళ్లచెరువు కొనుగోలు కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో బస్తాలు, లారీల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అవసరానికి అనుగుణంగా అన్నిరకాల చర్యలు తీసుకుని సమస్యను అధిగమిస్తున్నామన్నారు. తేమశాతం రాగానే వెంటనే కాంటాలు వేసి ధాన్యం మిల్లులకు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎం వెంట మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి, ఏఈవో రవీందర్, రైతులు పాల్గొన్నారు.

## ఐఎన్‌టీయూసీ సమావేశం

**రుద్రంపూర్, మే 7 – ప్రభాతవార్త:**

సివిల్ డిపార్ట్మెంట్ నందు సమస్యలపై ఐఎన్టీయూసీ సివిల్ ఫిట్ సెక్రటరీ కుమార్ గారి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడమైనది.. పలు సమస్యలపై కార్మికులతో చర్చించడం జరిగింది సమస్యలని అధిష్టానం దగ్గరికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారిస్తారని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రాజాక్ గారు మాట ఇవ్వడం జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్నవారు భాను కమల్, రహీం పాషా, రగినేని, ఏడుకొండలు, సాధనదం, విజయ ఫిట్టర్, వై శ్రీను, మోయుద్దీన్, వెంకస్వామి, తెనుగు వెంకటేశ్వర్లు ,జల్లి కిరణ్ కొమురయ్య, లెలిన్ బాబు, కుమార స్వామి, దాసరద్, సోపరి శివ, శ్రీపాల్ రెడ్డి పాల్గొన్నారు






## ఘనంగా శ్రీవాసవి మాత జయంతి వేడుకలు

**నేలకొండపల్లి, మే 7 ప్రభాతవార్త:**



ఆర్యవైశ్య కులస్తుల ఆరాధ్యదైవం అయిన శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు బుధవారం నేలకొండపల్లి నందు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి చిత్రపటంతో వారు శ్రీకోనేరు ఆంజనేయ స్వామి దేవాలయం నుంచి శ్రీసత్యసాయిబాబా మందిరం వరకు ఊరేగిపు నిర్వహించారు. అనంతరం, శ్రీసాయిబాబా మందిరంలో శ్రీవాసవి మాతకు అభిషేకములు చేసారు. అలాగే, మహిళలు కుంకుమ పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్, సంఘం నాయకులు యర్ర నాగేశ్వరరావు, మాటూరి సుబ్రమణ్యం, రాయపూడి కాంతారావు, బోనగిరి రామశేషయ్య, కొత్త కిరణ్, మాటూరి శేషగిరిరావు, కడిమల్ల గోపాలకృష్ణ, గురునాధం, ఆర్యవైశ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## పండుగలా మా ఇంటి మణిదీపం..

**కూసుమంచి, మే 7 (ప్రభాతవార్త) :**



మా ఇంటి మణిదీపం కార్యక్రమం పండుగలా నిర్వహిస్తున్నామని జిల్లా స్పెషల్ ఆఫీసర్ శ్రీలత, తిరుమలాయపాలెం ప్రాజెక్ట్ సీడీపీవో కవిత అన్నారు. బుధవారం మండలంలోని కేశవాపురం శివారు దేవునితండా గ్రామంలో నిర్వహించిన మా ఇంటి మణిదీపం కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఏ దంపతులకైతే ఇద్దరు ఆడపిల్లలు పుడతారో వారిని ప్రభుత్వం అధికారికంగా సన్మానించి, ఆ ఇంట్లో వేడుక చేయాలని ప్రకటించిన నేపథ్యంలో గ్రామానికి చెందిన వడిత్యా స్వాతి, నాగరాజు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం బేటీ పఢావో...బేటీ బచావో కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా దంపతులకు ప్రశంసా పత్రం అందించి, స్వీట్లు తినిపించి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ సూపర్ వైజర్ రమాదేవి, ఏఎన్ఎం, పంచాయతీ కార్యదర్శి, అంగన్ వాడీ టీచర్లు, బుల్లి నిర్మల, పద్మ, ప్రభావతి, లక్ష్మీబాయి, ఆశా కార్యకర్త, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పదేండ్లలో చేయని అభివృద్ధి ... మా ప్రభుత్వం చేస్తుంది

-ప్రతి పేదవాడికి సంక్షేమపథకాలు అందిస్తున్న ఘనత మా ప్రభుత్వానిదే

-ధరణిని బంగాళఖాతాంలో కలిపి రైతును రాజు చేసేందుకే భూభారతి తీసుకొచ్చాం

-ప్రతిపక్ష పార్టీ అయిన ఉగ్రదాడిని తిప్పికొట్టడానికి కేంద్ర ప్రభుత్వానికి సపోర్ట్‌గా నిలిచిన పార్టీ కాంగ్రెస్ పార్టీ

-రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



భద్రాచలం, ప్రభాతవార్త : గత పది సంవత్సరాలలో చేయని అభివృద్ధి మా ప్రభుత్వం వచ్చిన తర్వాత 16 నెలల్లో ఆర్థిక పరిస్థితి సహకరించక పోయిన అభివృద్ధి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఎక్కడ తగినీయకుండా అభివృద్ధితోపాటు ప్రజలకు ఇచ్చిన హామీలను సంక్షేమ కార్యక్రమాలను ప్రతి పేదవాడికి అందే విధంగా ఇస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మా ఇందిరమ్మ ప్రభుత్వ హయాంలో చేసి చూపెడుతున్నామని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం భద్రాచలంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ బాలికల పాఠశాలలో రూ.25.5 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టిన ప్రీ ఫ్యాబ్రికేటెడ్ భోజనశాలను, భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డులో ఒక కోటి 24 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టే అంతర్గత సిసి రోడ్లు మరియు డ్రైనేజీలు నిర్మాణానికి శంకుస్థాపన అలాగే గ్రంథాలయంలో అధునాతన సౌకర్యాలతో నిర్మించిన రీడింగ్ రూమ్ ఆయన ప్రారంభించి సౌకర్యాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవానికి ఇందిరమ్మ ప్రభుత్వ హాయం లో ఇచ్చిన హామీలకు అనుగుణంగా పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు అందిస్తున్నామని, పేదవాళ్లే



కావచ్చు ధనికులు కావచ్చు పది లక్షల రూపాయల వరకు పేదవాడికి జబ్బు చేస్తే రాజీవ్ ఆరోగ్య శ్రీ ఆరోగ్య కార్డు ద్వారా ఉచితంగా వైద్య సదుపాయం కల్పిస్తున్నామని,500 రూపాయలకే ఉచిత గ్యాస్ పథకం, వాటితోపాటు రాజీవ్ యువ వికాస కార్యక్రమం ద్వారా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నిరుద్యోగ యువకులకు 50 వేల నుండి 4 లక్షల రూపాయలవరకు రుణసదుపాయఅందిస్తున్నామని, ప్రతి పేద కుటుంబాలు తృప్తిగా సన్న బియ్యం తోటే భోజనాలు చేయాలని ఉగాది పండుగ రోజున ఈ బహుత్తర కార్యక్రమాన్ని ప్రారంభించామని, మా ప్రభుత్వము వస్తే రైతులను రాజుని చేస్తామని వాగ్దానం చేశామని, అన్నమాట ప్రకారం రూ.2 లక్షల రూపాయల వరకు రైతన్నలకు రుణమాఫీ చేశామని 25 లక్షల 65 వేల మందికి 687 కోట్ల రూపాయలని రైతు రుణమాఫీ చేసి సన్న వడ్లు పండించే రైతన్నలకు ఎకరానికి 500 రూపాయలు బోనస్ ఇచ్చిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వం ఉందని ఆయన అన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు అందించడానికి ప్రణాళికలు రూపొందించి ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్నామని, ఇందిరమ్మ ప్రభుత్వంలో ఏదైతే ఒక మైలురాయిగా పేదవాడికి కష్టంతో సంపాదించుకున్న భూములను భద్రత కల్పించే ఒక అద్భుతమైన భూభారతి చట్టం 2025 అంబేద్కర్ జయంతి నాడు ప్రారంభించి అనేక భూ సమస్యలను పరిష్కరించి రైతే రాజుగా ఉండేలా చర్యలు చేపడుతున్నామని, గత నెలలో కాశ్మీర్లో జరిగిన అల్లర్లను కేంద్ర ప్రభుత్వంలో మా ప్రభుత్వం అధికారంలో లేకపోయినా ప్రతిపక్ష పార్టీ అయినా దేశ ప్రజానీకానికి క్షేమం కొరకు అధికార పార్టీకి సపోర్టుగా నిలిచిన ఘనత మా కాంగ్రెస్ పార్టీకి ఉందని, యావత్ దేశ ప్రజలకు ఎటువంటి ముప్పు వాటిల్లకుండా కేంద్ర ప్రభుత్వానికి సపోర్టుగా నిలుస్తున్నామని అలాగే ఆపరేషన్ సింధూర కార్యక్రమంలో కూడా కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు కల్పించడానికి తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వానికి పూర్తి భద్రత కల్పించడానికి ముందున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్, ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్, ఆర్డీవో దామోదర్ రావు, జిల్లా అధికారులు ఐటీడీఏ యూనిట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆన్లైన్ బెట్టింగుల పేరుతో అత్యాశకు పోయి ఊబిలో చిక్కుకోవద్దు

- సులభంగా లోన్లు ఇస్తున్నారని ఆశపడి ఆన్లైన్ లోన్ యాప్ ల వలలో పడొద్దు

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచనలు



కొత్తగూడెం క్రైం, మే 7 - ప్రభాతవార్త: సులభంగా డబ్బు వస్తుందని ఆన్లైన్ బెట్టింగులు, గేములు, పేకాట, స్టాక్ మార్కెట్ ట్రేడింగులకు అలవాటు పడి సంపాదనంతా పోయి ఎంతోమంది అప్పుల పాలవుతున్నారని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకసారి కొంత మొత్తంలో డబ్బు రాగానే ఆన్లైన్ బెట్టింగ్, రమ్మి వంటి ఆటలు మంచి ఆదాయ మార్గమని యువత భావిస్తున్నారని అన్నారు. మొదట్లో కొద్దిపాటి లాభాలు రాగానే కూర్చున్న చోటే పెద్ద మొత్తంలో డబ్బులు సంపాదించాలనే ఆలోచనతో ఎంతోమంది ఆన్లైన్ బెట్టింగులు, గేములకు బానిసలుగా మారారని తెలిపారు. యువత మాత్రమే కాకుండా రిటైర్ అయిన ఉద్యోగులు, పెద్దవాళ్లు కూడా ఆన్లైన్ జూదం, గేమ్స్ బారినపడి అప్పుల ఊబిలో కూరుకుపోయి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. అప్పుల బాధలు తట్టుకోలేక ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని తెలిపారు. ఆన్లైన్ గేములు ముందుగానే ప్రోగ్రామింగ్ చేసి ఉంటాయనే విషయాన్ని గ్రహించలేక అనేక మంది మోసపోయి తమ డబ్బులను పోగొట్టుకుంటున్నారని తెలిపారు.

**- లోన్ యాప్ లతో అప్రమత్తంగా ఉండాలి...**

మనకు అవసరం ఉన్నా, లేకున్నా నిమిషాల్లోనే అప్పులు ఇస్తామంటూ వస్తున్న ఆన్లైన్ లోన్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. సులువుగా తమ ఖాతాలోకి సొమ్ము వస్తుందని లోన్ యాప్ ల నుండి అప్పులు చేసి ఆన్లైన్ బెట్టింగుల్లో, జూదంలో పోగొట్టుకుంటున్న వారి సంఖ్య రోజు రోజుకి పెరుగుతుందని తెలిపారు. ఆన్లైన్ లోన్ యాప్ ల ద్వారా అప్పులు ఇచ్చే కంపెనీలు, అప్పు తీసుకున్న వారి వ్యక్తిగత వివరాలన్నీ సేకరించి వారి వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నాయని తద్వారా అమాయకులు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని అన్నారు. కావున తల్లీదండ్రులు తమ పిల్లల దైనందిన కార్యకలాపాలను నిత్యం గమనిస్తూ ఉండాలని ఎస్పీ ఈ సందర్భంగా సూచించారు. బెట్టింగ్ యాప్ లలో లాభాలు వస్తాయన్నది భ్రమ అని గ్రహించాలన్నారు. ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లు వాడితే చట్ట ప్రకారం శిక్ష తప్పదని, బాధితులపైనా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేసారు. ఎవరైనా ఆన్లైన్ ద్వారా గానీ, నేరుగా గానీ బెట్టింగులకు పాల్పడుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.


# అర్హులకు ప్రభుత్వ పథకాలు

-వచ్చే నాలుగేండ్లలో రూ.20లక్షల ఇండ్ల నిర్మాణాలు

-దుమ్ముగూడెం మండలంలో పర్యటించిన మంత్రి పొంగులేటి



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : ప్రభుత్వం అందించే పలు పథకాలు అర్హులకే అందుతాయని వచ్చే నాలుగు సంవత్సరాల్లో రాష్ట్రంలో రూ.20లక్షల ఇండ్లు నిర్మించి పేదవారికి ఇచ్చేందుకు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం దుమ్ముగూడెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. తొలుత దుమ్ముగూడెం మండలంలోని చిన్నబండిరేవు గ్రామపంచాయతీ పరిధిలో రూ.7.5లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు అయిన నకిరికంటి వెంకటలక్ష్మి, రవికిరణ్, వాళ్ళ ఇంటి నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం సింగవరం గ్రామపంచాయతీ పరిధిలోని ఎన్.లక్ష్మిపురం గ్రామం వద్ద పెదవాగుపై నిర్మించనున్న సుమారు రూ.4.5కోట్ల సీఆర్ఆర్ నిధులతో నిర్మించే హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ పర్యటన సందర్భంలో ఆయన ప్రజలతో మాట్లాడుతూ ... రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోయిన రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుందని, మొదటి విడతగా ఒక్కో నియోజకవర్గానికి రూ.3,500ల ఇండ్లను నిర్మిస్తుందని ఆయన తెలిపారు.



భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, ఐటిడిఏ పీవో బీ.రాహుల్, హౌసింగ్ పీడీ శంకర్, నాయకులు బాలసాని లక్ష్మీనారాయణ, తుళ్ళూరి బ్రహ్మయ్య, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్, ఆర్డీవో దామోదర్‌రావు, దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, ఎంపీడీవో రామకృష్ణ, సీఐ బొడ్డు అశోక్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నపుంసక మొక్కలకు నష్టపరిహారం చెల్లించాలి

-ఆయిల్‌ఫెడ్ మనుగడను పరిరక్షించాలి



అశ్వారావుపేట రూరల్-ప్రభాతవార్త నాసిరకం పామాయిల్ సీడ్ ద్వారా పెనువిపత్తు వచ్చిపడే ప్రమాదం పొంచిఉన్నదని తెలంగాణా ఆయిల్‌ఫెడ్ అశ్వారావుపేట ఆయిల్‌పాం గ్రోయర్స్ సమాఖ్య ఆందోళన వ్యక్తం చేసింది. అధ్యక్షులు తుంబూరు ఉమామహేశ్వరరెడ్డి అధ్యక్షతన బుధవారం ఇక్కడ జరిగిన పత్రికా సమావేశంలో సంఘ బాధ్యులు పలువురు మాట్లాడారు. కర్లింగ్ మొక్కలకు పరిహారం చెల్లించేందుకు ఆయిల్‌పాం చట్టంగానీ, సీడ్‌యాక్ట్ గానీ, కన్స్యూమర్ ఏక్ట్ గానీ ఒప్పుకోదని ఛైర్మెన్ చెప్పడం భావ్యం కాదని వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. రైతు సంక్షేమం కోసం మాత్రమే ఉద్భవించిన ఫెడరేషన్ పెద్దలు ఈ విషయంలో పునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఐదారేళ్ళ వయసున్న తోటల్లోని పనికిమాలిన చెట్లను తొలగించి వాటి స్థానే కొత్త మొక్కలను నాటుకోవాలని పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారని, ఐతే ఇది సాధ్యం కాదని వారన్నారు. ఎందుకంటే ఐదేళ్ళు దాటితే నీడ వచ్చేస్తుందని, అక్కడ చిన్న మొక్కలు పెరగడం ఏవిధంగా ఆచరణీయమో చెప్పాలన్నారు. పైగా అదీకాక నర్సరీల్లోనే వీటికి గరిష్ఠంగా 30మాసాల వయసు దాటిపోతున్నదని వివరిస్తూ, ఇవి కూడా నపుంసకం కావనే గ్యారంటీ ఎవరిస్తారని నిలదీశారు. అఫ్‌టైప్ మొక్కలకు ఆయా కంపెనీలే రైతుకు పరిహారం ఇవ్వాలని సాక్షాత్తూ వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఒక మీటింగ్‌లో చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా సంఘ నాయకులు ప్రస్తావించారు. 2015-2022 సంవత్సరాల మధ్యన ఫెడరేషన్ నర్సరీల్లో పెంచబడిన సీడ్‌లింగ్స్‌లో పెద్దఎత్తున అవకతవకలు జరిగాయని, తక్షణం విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నర్సరీల్లోనుంచి మొక్కలు అక్రమంగా తరలిపోతున్న క్రమంలో అశ్వారావుపేట-సత్తుపల్లి పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేసినా చర్యలు లేవని నొచ్చుకున్నారు. గతంలో అశ్వారావుపేట డివిజినల్ మేనేజన్‌గా పనిచేసిన ఒకరికి రూ.40లక్షల రికవరీ పెట్టారని, కానీ ఆ డబ్బుని వసూలు చేయకుండా తాత్సారం చేస్తున్నారని ఆరోపించారు. అదే అధికారి విదేశాలనుంచి దొంగ సరుకుని తెప్పించడంలో కీలక పాత్ర పోషించారని, థర్డ్ క్వాలిటీ దిగుమతికి కారకులైన ఇలాంటి వారిపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రేగళ్ళపాడు నర్సరీలోని పనికిమాలిన సీడ్‌లింగ్స్ వ్యవహారం ఎక్కడిదాకా వచ్చిందో చెప్పాలని, వాటిని పూర్తిగా రిమూవ్ చేస్తున్నారా లేక ఎవరికైనా అమాయకులకు అంటగట్టే కుట్ర చేస్తున్నారో తేలాలన్నారు. అనేక ప్రాంతాల్లో గిరిజన రైతులనేకమందికి భూములున్నా పట్టాదారు పాస్‌పుస్తకాలు లేవని, అలాంటి వారికి పామాయిల్ మొక్కల సరఫరాపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. తోట వేసిన తేదీ, బ్రీడ్ ,బ్యాచ్ నెంబర్లు, విస్తీర్ణం, ఫ్రూట్ ఏతేదీన ఎంత వచ్చింది, పేమెంట్ ఎంత ఇచ్చారు, వంటి అంశాలు సామాన్య రైతుకు తెలియడానికి ఒక మొబైల్ ఏప్ రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కె.పుల్లయ్య, చెలికాని సూర్యారావు, పుచ్చకాయల సోమిరెడ్డి, దొడ్డా చక్రధరరావు, చెలికాని వెంకటరావు, జగ్గవరపు దామోదర్‌రెడ్డి, కారం శ్రీరాములు తదితరులు పాల్గొని ప్రసంగించారు.